1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 20 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 21 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 20 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 21 January 2026 PAGES : 8 PRICE : 3/-

# పెట్టుబడులకు ఆంధ్రప్రదేశను మించిన గమ్యస్థానం లేదు



- దావోస్ లో చంద్రబాబు టీమ్ బిజీ బిజీ
- ఒక్కసారి ఏపీకి వచ్చి చూడాలని పారిశ్రామికవేత్తలకు పిలుపు
- కూటమి ప్రభుత్వ వ్యాపార వేగం కళ్లారా చూడాలని సూచన

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 20)

ఆంధ్రప్రదేశ్‌ను మించిన ఉత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొకటి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలు స్వయంగా ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను, పెట్టుబడులకు ఉన్న సానుకూల వాతావరణాన్ని ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో తాము పాటిస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాలను చూసిన తర్వాతే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశాల్లో పాల్గొంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంగళవారం సీఐఐ నిర్వహించిన "ఇండియా ఎట్ ది సెంటర్: ది జాగ్రఫీ ఆఫ్ గ్రోత్ – ది ఆంధ్రప్రదేశ్ అడ్వాంటేజ్" అనే సెషన్?లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కేవలం పెట్టుబడుల గమ్యస్థానం మాత్రమే కాదని, అది ఒక వ్యూహాత్మక ప్రయోజనం (స్ట్రాటజిక్ అడ్వాంటేజ్) అని పారిశ్రామిక దిగ్గజాలకు చెప్పినట్లు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. "భారత్?లోకి వస్తున్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో దాదాపు నాలుగో వంతు వాటాతో, మా వ్యాపార నిర్వహణ వేగం ఏపీని ఒక ప్రధాన పెట్టుబడుల కేంద్రంగా నిలబెట్టింది. దీర్ఘకాలిక వృద్ధి కోసం మాతో భాగస్వాములు కావాలని ప్రపంచ పరిశ్రమలను ఆహ్వానిస్తున్నాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచ శక్తిగా ఎదుగుతుందని, ఈ పరివర్తనలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో నిలుస్తుందని చంద్రబాబు

## వైన్, షాంపైన్‌పై 200 శాతం టారిఫ్‌లు ఫ్రాన్స్‌ను బెదిరించిన ట్రంప్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 20)

మిత్రుడు, శత్రువు అనే తేడా లేకుండా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బెదిరింపులకు పాల్పడుతున్నారు. తను అనుకున్నది సాధించుకునేందుకు టారిఫ్‌లను ఆయుధంగా వాడుతున్నారు. తాజాగా ఫ్రాన్స్‌పై 200 శాతం టారిఫ్‌లు వేస్తానని బెదిరించారు. గాజా శాంతిమండలిలో చేరాలన్న ట్రంప్ ఆహ్వానాన్ని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తిరస్కరించడం.. ట్రంప్ ఆగ్రహానికి కారణమైంది. దాంతో ఫ్రాన్స్ వైన్, షాంపైన్‌దిగుమతులపై ఈ టారిఫ్?లు ఉంటాయని మీడియాతో మాట్లాడారు. "నేను ఆయన (మెక్రాన్?ను ఉద్దేశించి) వైన్లు, షాంపైన్లపై 200 శాతం టారిఫ్‌లు విధిస్తాను. అప్పుడు ఆయన తప్పక శాంతిమండలిలో చేరతారు. అయితే ఇప్పుడు ఆయన చేరాల్సిన అవసరం లేదు" అని అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు. అలాగే మెక్రాన్ నుంచి వచ్చిన ప్రైవేట్ మెసేజ్‌ను షేర్ చేశారు. "ఇరాన్, సిరియా విషయంలో ఏకాభిప్రాయంతో ఉన్నాం. కానీ గ్రీన్?లాండ్ విషయంలో మీరు ఏం చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. దావోస్‌లో సమావేశం అనంతరం పారిస్‌లో జీ7 సమావేశం ఏర్పాటుచేస్తాను. మీరు యూఎస్‌కు వెళ్లడానికి ముందు ఇద్దరం కలిసి డిన్నర్ చేద్దాం" అని మెక్రాన్ తన సందేశంలో పేర్కొన్నట్టుగా ఉంది. గాజాలో శాంతి నెల కొల్పేందుకు ఉద్దేశించిన మండలిలో భాగం పంచుకోవాలని భారత్ సహా కొన్ని దేశాలను అమెరికా అధ్యక్షుడు, ఆ మండలి చైర్మన్ డొనాల్డ్‌ట్రంప్ ఆహ్వానించిన -మిగతా 2లో

## దేశం కోసం బుల్లెట్లు ఎదుర్కొన్నాం: ఫారూక్ అబ్దుల్లా



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 20)

దేశం కోసం తాము బుల్లెట్లను ఎదుర్కొన్నామని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫారూక్ అబ్దుల్లా చెప్పారు. అవసరమైతే మరోసారి ఎదురు నిలబడతామన్నారు. జమ్మూకశ్మీర్‌ను మళ్లీ విభజించాలనే డిమాండ్లను తప్పుపట్టారు. వాటిని మూర్ఖత్వంగా పేర్కొన్నారు. భవిష్యత్తులో లద్దాఖ్ తిరిగి జమ్మూకశ్మీర్‌లో విలీనం కావొచ్చన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యక్రమం సందర్భంగా ఈమేరకు మాట్లాడారు.ఎన్సీ, పీడీపీలు జమ్మూకశ్మీర్‌లో రాళ్లదాడులు, ఉగ్రవాదాన్ని తిరిగి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్నాయని భాజపా చేసిన ఆరోపణలను ఫారూక్ అబ్దుల్లా ఖండించారు. "అలజడులు సృష్టించాలనుకుంటున్నది వారే.. మేం కాదు. -మిగతా 2లో

## క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పండి.. ఐబీఎంను కోరిన చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 20)

దావోస్ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు పలు కీలక భేటీల్లో పాల్గొంటున్నారు. ఐబీఎం చైర్మన్, సీఈవో అర్వింద్ కృష్ణ.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్? సెంటర్ ఏర్పాటుపై ఐబీఎం సీఈవోతో చర్చించారు. క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పాలని చంద్రబాబు ఆయనను కోరారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలకు ఐబీఎం సీఈవో సానుకూలంగా స్పందించారు. కృత్రిమ మేధ(ఏఐ)లో భారత్‌లోని 50 లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వాలని ఐబీఎం నిర్ణయించింది. ఏపీలో 10 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. -మిగతా 2లో

## మేం మిస్సైల్స్.. చంద్రబాబు మా జీపీఎస్



- మా మంత్రుల మధ్య పనిలో పోటీ
- ప్రజల ఆశయాలను నిలబెట్టుకోవడం మా బాధ్యత
- యూరప్ తెలుగు దయాస్పొరా సమావేశంలో మంత్రి లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 20)

'వైకాపా ప్రభుత్వంలో కోడిగుడ్డు మంత్రిని దావోస్ ఎందుకు వెళ్లలేదంటే బాగా చలిగా ఉంటుందని, అందుకే వెళ్లలేదని చెప్పారు. కానీ ఎండా, వానా, చలీ ఏదీ లెక్క చేయకుండా ప్రజల కోసం అహర్నిశలు కష్టపడే వ్యక్తి మన సీఎం చంద్రబాబు. ఆయన నాయకత్వంలో మా యంగ్ టీమ్ పని చేస్తోంది. నాలుగున్నర దశాబ్దాల రాజకీయ అనుభవంతో, ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన ఆయన మెంటరింగ్ మా అదృష్టం. మేం అందరం మిస్సైళ్లలాంటి వారం. చంద్రబాబు మాకు జీపీఎస్' అని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అభివర్ణించారు. చంద్రబాబు నాయకత్వంలో తామంతా ఎలాంటి ఈగోలు లేకుండా పని చేస్తున్నామన్నారు. నేను విశాఖ ఎకనామిక్ కారిడార్ అంటే టీజీ భరత్ తిరుపతి ఎకనామిక్ కారిడార్ అంటున్నారు, పెట్టుబడులకు మేం పోటీ పడుతున్నామని లోకేశ్? చెప్పారు. పని విషయంలో కేబినెట్?లో సహచరుల మధ్య పోటీ వాతావరణం ఉందన్నారు. జ్యూరిక్‌లో యూరప్ తెలుగు దయాస్పొరా సమావేశంలో లోకేశ్ మాట్లాడారు.

ప్రభుత్వ నిర్ణయాల్లో తప్పులుంటే చెప్పండి : 'గత ఎన్నికల్లో ఏ ఆశయాలతో ప్రజలు మమ్మల్ని గెలిపించారో వాటిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది మన ప్రభుత్వం. పది నిర్ణయాల్లో మూడు తప్పులు ఉంటాయి. వాటిని తెలియజేయాల్సిన బాధ్యత మీపై, సరిదిద్దుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. పవనన్న చెప్పినట్లు ఈ ప్రభుత్వం కనీసం 15 ఏళ్లు ఉండాలి. -మిగతా 2లో

## గత ప్రభుత్వ రీసర్వే అంతా తప్పుల తడకలే మంత్రి అనగాని



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 20)

కూటమి ప్రభుత్వ హయంలో పూర్తి కచ్చితత్వంతో రీసర్వే 2.0 చేపడుతున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఇప్పటికే మూడు దశల్లో 2,097 గ్రామాల్లో రీసర్వే పూర్తయ్యిందని.. నాలుగో దశలో 1,613 గ్రామాల్లో కొనసాగుతున్నట్లు వెల్లడించారు. రైతుల సంపూర్ణ భాగస్వామ్యంతో ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రీసర్వే కాలాన్ని 90 రోజుల నుంచి 143 రోజులకు పెంచామని చెప్పారు. గత ప్రభుత్వంలో చేపట్టిన రీసర్వే అంతా తప్పుల తడకలే అని ధ్వజమెత్తారు. ప్రజల నుంచి గత ప్రభుత్వ రీసర్వేపై 7.5 లక్షల ఫిర్యాదులు అందాయని తెలిపారు. గత ప్రభుత్వం పాస్ పుస్తకాలపై ముద్రించిన క్యూఆర్? కోడ్?లో రియల్ టైమ్ డేటా కనపడడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వ క్యూఆర్ కోడ్?లో రియల్ టైమ్ డేటాతో పాటు నావిగేషన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## ఇకపై నితిన్ నబినే నా బాస్.. నేను కార్యకర్తను మాత్రమే: ప్రధాని మోదీ

### బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబిన్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 20)



బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ (46) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ చరిత్రలోనే అత్యంత పిన్న వయసులో ఈ పదవిని చేపట్టిన నేతగా ఆయన రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టినీ ఆకర్షించాయి. "ఇకపై పార్టీ వ్యవహారాల్లో నితిన్ నబిన్ నా బాస్, నేను ఒక సాధారణ కార్యకర్తను మాత్ర?మే" అని మోదీ పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 'సంఘటన్ పర్వ్' కార్యక్రమంలో నితిన్ నబిన్ ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా.. నూతన అధ్యక్షుడిని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పార్టీ రాజ్యాంగానికి అనుగుణంగా ప్రజాస్వామ్యబద్ధంగా సంస్థాగత ఎన్నికలు జరిగాయని తెలిపారు. "ప్రభుత్వ అధినేతగా నాకు ఎంత అనుభవం ఉన్నా, అన్నింటికంటే -మిగతా 2లో

## ఇకపై ఉదయం ధాన్యం కొంటే.. సాయంత్రానికి నగదు జమ

### పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 20)

ఖరీఫ్?లో ఇప్పటి వరకు 6,83,623 మంది రైతుల నుంచి రూ.9,890 కోట్ల విలువైన 41.69 లక్షల టన్నుల ధాన్యం సేకరించామని.. అందులో రూ.9,800 కోట్లు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేశామని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఇకపై ఉదయం ధాన్యం కొంటే.. అదే రోజు సాయంత్రానికి నగదు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రబీ ధాన్యం



కొనుగోలుకు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని.. రైతు సేవా కేంద్రాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించేలా శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఆయన విజయవాడలోని పౌర సరఫరాలశాఖ కమిషనరేట్‌లో ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. తిరుపతి, నెల్లూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఖరీఫ్ ధాన్యం సేకరణ కొనసాగుతుందని ఆయన వివరించారు. 'రైతులు -మిగతా 2లో

## సీబీజీ ప్లాంట్ల నిర్మాణ పనులను వేగవంతం చేయండి

### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్






(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 20)

కనిగిరిలో నిర్మాణంలో ఉన్న సీబీజీ (కంప్రెస్డ్ బయో గ్యాస్) ప్లాంట్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లాంట్ నిర్మాణ పనుల పురోగతిపై రిలయన్స్ సీబీజీ ప్లాంట్ ప్రతినిధులతో మంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్లాంట్ నిర్మాణం ఏ దశలో ఉందో అడిగి తెలుసుకున్న మంత్రి, పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. దీనికి స్పందించిన రిలయన్స్ ప్రతినిధులు, జూన్ నెల నాటికి సీబీజీ ప్లాంట్ నిర్మాణ పనులు పూర్తవుతాయని మంత్రికి వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, భూగర్భ జలాల మట్టాన్ని పెంచే దిశగా ప్లాంట్ పరిసరాల్లో పాండ్స్ (నీటి గుంతలు) ఏర్పాటు చేయాలని రిలయన్స్ ప్రతినిధులకు మంత్రి సూచించారు. అభివృద్ధితో పాటు పర్యావరణ సమతుల్యత కూడా అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. అలాగే ఉమ్మడి ప్రకాశం జిల్లాల్లో సోలార్ పార్క్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం అధ్యయనం చేస్తోందని మంత్రి తెలిపారు. పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులు పెంచడం ద్వారా విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా యువతకు జిల్లాలోనే ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, సీబీజీ ప్లాంట్లు, సోలార్ పార్కులు వంటి పరిశ్రమలతో స్థానికంగా ఉద్యోగాల సృష్టి జరుగుతుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు.

## నూతన మున్సిపల్ కమిషనర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన జనసైనికులు హల్చల్ జహీర్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 20)

పొదిలి నగర పంచాయతీ నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మారుతీరావుని మంగళవారం తన కార్యాలయంలో మండల జనసేన నాయకులు షేక్ హల్చల్ జహీర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జహీర్ వెంట మదార్ వలి, మోసిన్‌లు ఉన్నారు.

## రామచంద్రనగర్‌లో ఉచిత పశు ఆరోగ్య శిబిరం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 20)

మండలంలోని కొత్త పాలెం పంచాయతీ రామచంద్రనగర్ నందు మండల పశు వైద్యాధికారి డాక్టర్ బత్తుల బాలకృష్ణ ఆద్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పాడి పశువులు, దూడలు, గొర్రెలు, మేకలకు ఉచితంగా మందులు సరఫరా చేయడంతో పాటు 23 పశువులకు గర్భకోశ వ్యాధులకు వైద్యం చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ బత్తుల బాలకృష్ణ మాట్లాడుతూ పాడి రైతులకు మినీ గోకులం షెడ్లు, ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా గడ్డి పెంపకం, పశువులకి ఇన్సూరెన్స్, 1962 మొబైల్ అంబులెన్సు సేవ పథకాల గుర్చి అవగాహన కల్పించారు. సకాలంలో పశువులకి వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని, పశువులు యదలో ఉన్నప్పుడు కృత్రిమ గర్భధారణ వీర్యంను చేపించుకోవాలని వారికి వివరించారు. కేవలం 150 రూపాయలకే ప్రభుత్వం ఆడ దూడలు పుట్టే సెమిన్ అందిస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో చిన్నగంజాం మండల పశు వైద్యాధికారి డాక్టర్ బత్తుల బాలకృష్ణ, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ కిషోర్, పశు సంవర్ధక సహాయకుడు కుమార్ పాల్గొన్నారు.

### మొదటి పేజీ తరువాయి

## పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను మించిన గమ్యస్థానం లేదు

ధీమా వ్యక్తం చేశారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్ ఆకర్షించిందని అధికారిక విడుదల వెల్లడించింది. ఈ సెషన్?లో గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఫ్యూయల్, డిజిటల్ ఇన్?ఫ్రాస్ట్రక్చర్, లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో ఉన్న అపారమైన పెట్టుబడి అవకాశాలపై చర్చ జరిగింది.

**భవిష్యత్ ప్రణాళికలు, ప్రభుత్వ మద్దతు**

వివిధ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వ విధానాలను, పెట్టుబడి అవకాశాలను చంద్రబాబు నాయుడు విస్తృతంగా వివరించారు. గ్రీన్ అమ్మోనియా, గూగుల్ పెట్టుబడులు, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ గురించి పారిశ్రామికవేత్తలకు తెలిపారు. స్పేస్ సిటీ, పోర్టులు, విమానాశ్రయాలు, హైవే కనెక్టివిటీ వంటి అంశాలపై తాము ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్?లో సంకీర్ణ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అన్ని విధాలా అండగా నిలుస్తోందని భరోసా ఇచ్చారు. వ్యవసాయ, వైద్య రంగాల్లో డ్రోన్?లను వినియోగించనున్నట్లు, 2026 నాటికి ఆంధ్రప్రదేశ్ నుంచి డ్రోన్ అంబులెన్స్?ను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్?కు ఉన్న 1,054 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం, పోర్టులు, విమానాశ్రయాలే తమ బలం అని సీఎం పేర్కొన్నారు. రాబోయే 3-4 ఏళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

**దావోస్ అనుభవం, మారిన పరిస్థితులు**

“నేను దశాబ్దాలుగా దావోస్?లో ప్రపంచ ఆర్థిక వేదికకు హాజరవుతున్నాను. ప్రతిసారీ ఇక్కడికి వచ్చినప్పుడు పారిశ్రామికవేత్తలు, నిపుణుల నుంచి కొత్త విషయాలు నేర్చుకుంటాను. కొత్త ఆలోచనలను పంచుకుంటాను. టెక్నాలజీతో సహా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకుని, దానికి అనుగుణంగా విధానాలను రూపొందిస్తాను. దావోస్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల ఆలోచనలను అర్థం చేసుకుని రాష్ట్రాన్ని వ్యాపార అనుకూల రాష్ట్రంగా మారుస్తున్నాం” అని చంద్రబాబు అన్నారు.

“నాలెడ్జ్ ఎకానమీ (జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థ) దేశ ఆర్థిక వ్యవస్థను మార్చేస్తుంది. సంపద సృష్టి జరుగుతుంది. భారతీయులు, ముఖ్యంగా తెలుగు ప్రజలు టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముందున్నారు. టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటేనే అద్భుతమైన ఫలితాలు సాధించగలం. ప్రపంచంలో మరే దేశానికీ లేని యువశక్తి భారత్?కు ఉంది. దేశానికి ప్రస్తుతం అసమానమైన, సమర్థవంతమైన నాయకత్వం ఉంది. గతంలో ఆంధ్రప్రదేశ్‌కు పారిశ్రామికవేత్తలను తీసుకురావడం చాలా కష్టంగా ఉండేది. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదు. తెలుగు ప్రజల విజయాలు, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఒక సానుకూల అంశంగా మారాయి” అని చంద్రబాబు వివరించారు.

## మేం మిస్సైల్స్.. చంద్రబాబు మా జీపీఎస్

**తెలుగువారిని కలిశాకే ముందుకు**

సముద్రాలు దాటినా మీరు సంప్రదాయాలు మర్చిపోలేదు. తెలుగును, తెలుగు సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకుంటున్నారు. జ్యూరిక్‌లో తెలుగు వారి జోష్ అదిరిపోయింది. యూరప్?లో ఉన్న సుమారు 20 దేశాల నుంచి తెలుగువారు ఈ సమావేశానికి వచ్చారు. సీఎం చంద్రబాబు, నేను ఏ దేశం వెళ్లినా ముందు తెలుగువారిని కలిశాకే అధికారిక కార్యక్రమాలకు వెళ్తున్నాం. గతేడాది ఏపీ గ్రోత్? స్టోరీ ఇక్కడే ప్రారంభమైంది. మీతో సమావేశమైన తర్వాత దావోస్ సమావేశానికి హాజరయ్యాం. అక్కడి నుంచి తిరుగులేదు. 18 నెలల్లో రూ.23.50 లక్షల కోట్ల పెట్టుబడులు, తద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి. భారతదేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3% ఒక్క ఏపీకే వచ్చాయి. చంద్రబాబు అప్పట్లో ఐటీ, ఇప్పుడు క్వాంటమ్ అని మనల్ని ముందుకు నడిపిస్తున్నారు. గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ఏపీలో పెడుతోందన్నా, ఈరోజు పారిశ్రామికవేత్తలు మన రాష్ట్రం వైపు చూస్తున్నారన్నా అందుకు కారణం చంద్రబాబే. ఆయన చాలా రేర్?పీస్, యూనిక్? పీస్. ఆయన్ను మనం అనుసరిస్తే చాలు. భోగాపురం విమానాశ్రయం, రాజధాని అమరావతి నిర్మాణం, క్వాంటమ్‌టెక్నాలజీ అంటుంటే కొందరు విమర్శలు చేస్తున్నారు. ఎర్రబస్సు రాని ఊరికి ఎయిర్‌పోర్టు అవసరమా అని జగన్ ఎగతాళి చేశారు. అక్కడే భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మించి చూపించారు చంద్రబాబు' అని లోకేశ్ పేర్కొన్నారు.

**మీరే మా అంబాసిడర్లు**

'ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా తెలుగుజాతి గర్వపడేలా పని చేద్దాం. మీరంతా మా బ్రాండ్ అంబాసిడర్లు. ఏపీలో పెట్టుబడులు పెట్టండి. మీరు పని చేసే కంపెనీలకు విస్తరించే ఆలోచన ఉంటే వారికి ఏపీ గురించి చెప్పండి' అని ప్రవాసాంధ్రులకు లోకేశ్ పిలుపునిచ్చారు.

**ఏడుపుగొట్టు టీమ్? 11**

'ఏపీలో టీమ్? 11 ఉంది. అదో ఏడుపుగొట్టు టీం. పెట్టుబడులు తీసుకువస్తామంటే ఏడుస్తారు. పెట్టుబడుల కోసం మేం విదేశాలకు వెళ్తే ఏపీకి రావద్దని ఆ కంపెనీలకు ఈ-మెయిల్స్ పెడుతారు. సీఎం చంద్రబాబును చూసి ఆ కంపెనీలు వస్తే మాత్రం ఆ క్రెడిట్ తమ ఖాతాలో వేసుకోవాలనుకుంటున్నారు. వారికి కోడికత్తి, బాబాయిని లేపేయడం, తల్లిని, చెల్లిని గెంటేయడం వంటి క్రెడిట్‌లే ఇవ్వగలం' అని లోకేశ్ విమర్శించారు.

**ఏపీలో బ్యూలర్ ఫుడ్స్, గ్రెయిన్ టెక్నాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేయండి : లోకేశ్**

**బ్యూలర్ ఇండియా ఛైర్మన్ దీపక్ మానేతో మంత్రి లోకేశ్**

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో బ్యూలర్ ఫుడ్స్, గ్రెయిన్ టెక్నాలజీ అప్లికేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. ఫుడ్ సెక్యూరిటీ టెక్నాలజీ, ఆహారశుద్ధి రంగాల్లో అంతర్జాతీయంగా 140 దేశాల్లో సప్లయ్ చైన్ ఇంటిగ్రేషన్ కలిగి ఉన్న బ్యూలర్ గ్రూపు ఎగ్జిక్యూటివ్ బోర్డు సలహాదారు, బ్యూలర్ ఇండియా ఛైర్మన్ దీపక్ మానేతో జ్యూరిక్?లో ఆయన భేటీ అయ్యారు.

## వైన్, షాంపైన్‌పై 200 శాతం టారిఫ్‌లు ఫ్రాన్స్‌ను బెదిరించిన ట్రంప్

సంగతి తెలిసిందే. గాజా పునరాభివృద్ధికి నిధుల సమీకరణ, పాలన పర్యవేక్షణకు మండలిని తొలుత ఉద్దేశించారు. గాజాలో ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ రెండోదశలో భాగంగా దీనిని తెరపైకి తెచ్చారు. ఈ ఆహ్వానాన్ని మెక్రాన్ తిరస్కరించారు. మరోవైపు.. గ్రీన్‌లాండ్ విషయంలో తమకు మద్దతు తెలపని దేశాలపై 10శాతం అదనపు సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ఇప్పటికే ప్రకటించారు. దీనిపై ఫ్రాన్స్ అధ్యక్షుడు స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులకు లొంగబోమని స్పష్టం చేశారు. అలాగే తమ ఐరోపా యూనియన్‌కు చెందిన ట్రేడ్ బజూకను తొలిసారి ఉపయోగించేందుకు సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్? నుంచి 200 శాతం సుంకాల హెచ్చరిక వచ్చింది.

## ఇకపై నితిన్ నబినే నా బాస్.. నేను కార్యకర్తను మాత్రమే: ప్రధాని మోదీ

ముందు నేను బీజేపీ కార్యకర్తను. ఈ విషయంలో గర్వపడతాను” అని మోదీ అన్నారు. “వికసిత భారత్ నిర్మాణానికి రానున్న 25 ఏళ్లు చాలా కీలకం. ఈ ముఖ్యమైన సమయంలో నితిన్ నబిన్ పార్టీని ముందుకు నడిపిస్తారు. ఆయన ఒక మిలీనియల్ (జనరేషన్ వై... జెన్ జెడ్ కు ముందు తరం), యువ శక్తితో పాటు సంస్థాగత అనుభవం కూడా ఉంది” అని ప్రధాని ప్రశంసించారు.అటల్ జీ, అద్వానీజీ నుంచి జేపీ నడ్డా వరకు పార్టీ అధ్యక్షులుగా చేసిన సేవలను మోదీ గుర్తు చేసుకున్నారు. నాయకులు మారినా పార్టీ సిద్ధాంతాలు, దిశ మారవని స్పష్టం చేశారు. అనంతరం మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన యువకుడైన నితిన్ నబిన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం చరిత్రాత్మకమని అన్నారు. పార్టీకి మార్గనిర్దేశం చేసిన ప్రధాని మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేవలం ఒక్కరే నామినేషన్ వేయడంతో బీజేపీ జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఎలక్టోరల్ కాలేజ్ నితిన్ నబిన్?ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

## ఇకపై ఉదయం ధాన్యం కొంటే.. సాయంత్రానికి నగదు జమ

ఇబ్బంది పడకుండా తొలిసారిగా ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి ధాన్యం తరలిస్తున్నాం. తేమ శాతం, జీపీఎస్, రవాణా సమస్యలు సమర్థంగా అధిగమించాం' అని మనోహర్ పేర్కొన్నారు. రబీలోనూ గోతాలు, రవాణా, నిల్వ సౌకర్యాల్లోనూ ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. సమావేశంలో పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఢిల్లీరావు, అధికారులు పాల్గొన్నారు.

## దేశం కోసం బుల్లెట్లు ఎదుర్కొన్నాం: ఫారూక్ అబ్దుల్లా

దేశ సమగ్రతకు మేం బుల్లెట్లు ఎదుర్కొన్నాం. అవసరమైతే మరోసారి సిద్ధమే” అని అన్నారు. జమ్మూకశ్మీర్? నుంచి జమ్మూను విడదీసి రాష్ట్ర హోదా ఇవ్వాలంటూ వస్తున్న డిమాండ్లపై స్పందిస్తూ.. తమ పార్టీ ఎప్పుడూ అలాంటి ఆలోచనలు చేయలేదని తెలిపారు.

**ప్రసంగంలో కొన్ని పేరాలు చదవని గవర్నర్?.. కేరళలోనూ వివాదం**

గతంలో లద్దాఖ్‌ను విడగొట్టారని, దాని వల్ల ఏం ప్రయోజనం కలిగిందని ప్రశ్నించారు. ఏదో ఒక రోజు లద్దాఖ్ తిరిగి జమ్మూకశ్మీర్?లో కలుస్తుందన్నారు. స్థానికంగా కొత్త జిల్లాల ఏర్పాటు అనవసరమని చెప్పారు. పాకిస్థాన్‌తో భారత్ చర్చలు జరపాలా వద్దా అనే అంశంపై స్పందిస్తూ.. మీడియాకు 'పాకిస్థాన్ ఫోబియా' ఉందని ఆరోపించారు. పొరుగు దేశాలను మార్చలేమని గతంలో మాజీ ప్రధాని వాజ్‌పేయీ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు.

## క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పండి.. ఐబీఎంను కోరిన చంద్రబాబు

అనంతరం సీఎం చంద్రబాబుతో గూగుల్ క్లౌడ్‌సీఈవో థామస్? కురియన్ భేటీ అయ్యారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణంపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది. జాప్యం లేకుండా డేటా సెంటర్‌నిర్మాణం పూర్తి చేయాలని సీఎం కోరారు.

## సురక్షితమైన తాగునీరు ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారుల పై ఉంది




### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 20)

సురక్షితమైన తాగునీరు ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. నీటి సరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమాల జిల్లాస్థాయి అమలు కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. జల జీవన్ మిషన్ కింద ఇంటింటికి తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సమర్ధంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఐదు మండలాలు విడిపోయిన తర్వాత జిల్లాలో 351 గ్రామపంచాయతీలు ఉండగా 11.25 లక్షల జనాభా ఉన్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 2,95,495 గృహాలు ఉన్నాయని, ఒక లక్ష 26 వేల 122 గృహాలకు కుళాయి కనెక్షన్ ఇచ్చామన్నారు. మరో ఒక లక్ష 28,873 గృహాలకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. అమృతధారా పథకం కింద నీటి సరఫరా కొరకు ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి 55 లీటర్ల పరిశుభ్రమైన తాగునీటిని సరఫరా చేయాలని ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రస్తుతం జల జీవన్ మిషన్ కింద రూ.159.88 కోట్లతో 619 పనులు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ప్రస్తుతం రూ.93.83 కోట్లతో 248 పనులు మాత్రమే చేయడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. మిగిలిన పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా బ్యాంకులకు జిల్లా పరిషత్ నుంచి రూ.4.39 కోట్లు నిధులు రావాల్సి ఉందని, తక్షణమే విడుదల చేయాలని సూచించారు. తాగునీటి ట్యాంకులు, చెరువులు, నీటిని శుద్ధి చేసే ట్రీట్మెంట్ ప్లాంట్ల వద్ద తాగునీటి పరీక్షలు నిర్వహించాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద సామాజిక మరుగుదొడ్ల నిర్మాణాలు వేగంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. 320 సామాజిక మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యం కాగా ప్రస్తుతం 186 మాత్రమే పూర్తి చేయడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. 2.63 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యం కాగా, నేటికీ 10,039 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. ప్రతి గ్రామాలు మరుగుదొడ్లు ఉండాలని సూచించారు. పారిశుద్ధ్య గ్రామాలుగా బాపట్ల జిల్లాను తీర్చిదిద్దాలన్నారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలో ఉన్న కమిటీలు సమర్థంగా పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. జిల్లా పరిషత్ నుంచి బాపట్ల జిల్లాకు ఎంత నిధులు కేటాయిస్తున్నారు. ఏ పనులకు వాటిని వినియోగిస్తున్నారో సమగ్రమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పంచాయతీల అభివృద్ధికి నిధుల కేటాయించాలని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, డిపిఓ ప్రభాకర్‌రావు, డిఆర్‌డిఏ పిడి బి సింగయ్య, గుంటూరు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో కృష్ణ, డ్వామా ఏపిడి శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.




## ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు




(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జనవరి 20)

జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్నిపురస్కరించుకుని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తర్లుపాడు మండల తహసీల్దార్ కేకే కిషోర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు “ఓటు హక్కు – దాని ప్రాముఖ్యత” అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు.ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, ప్రతి ఒక్కరూ తమఓటుహక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ విద్యార్థులకు సూచించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచి, రాణించిన విద్యార్థులకు తహసీల్దార్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మిరెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ సుధీర్, మహిళా కానిస్టేబుల్ రాజేశ్వరి, విఆర్ఏ చల్లగాలి చెన్నయ్య, సిఓ విష్ణు, తదితరులు పాల్గొన్నారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

21.01.26 బుధవారం




## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్లకు జన్మదిన శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)

ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు జన్మదిన వేడుకలు మంగళవారం ఆయన నివాసంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా షణ్ముఖ వెలుగు దినపత్రిక స్టాఫ్ ఫొటోగ్రాఫర్ ఉబ్బా అశోక్ ఎమ్మెల్యేను కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శభాష్ రాజాబాబు..!

ప్రకాశం కలెక్టర్‌కు ప్రత్యేక అవార్డు

ఓటర్ల జాబితా మ్యాపింగులో పనితీరుకు గుర్తింపు

25న విజయవాడలో అవార్డు అందుకోనున్న కలెక్టర్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 20)

ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ సమ్మరీ (ఎస్.ఐ.ఆర్) 2026లో ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబుకు ప్రత్యేక అవార్డు దక్కింది. ఓటర్ల మ్యాపింగ్‌లో సాధించిన పురోగతికి గాను (తరువాయి 4లో...)



# ఆ హాస్టల్ అంతా అక్రమం

### అక్రమ వెంచర్, డొంక భూమిలో భవన నిర్మాణం

### గతంలో వేడిపాలు పడి పిల్లవాడు గాయపడినా చర్యలు శూన్యం

### ముడుపుల మత్తులో అధికారులు

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 20)

పిల్లి కళ్ళు ముసుకుని పాలు తాగుతూ తనను ఎవరు చూడలేదనుకునేలా వుంది జిల్లా శిశు సంక్షేమ, విద్యా శాఖ, పంచాయతీ అధికారులు తీరు. లైసెన్సులు లేకుండా చిన్నగంజాం మండలం మున్నంవారిపాలెం పంచాయతీ పరిధిలో (హోర్ట్) బాలుర హాస్టల్ నందు సుమారు 50 మంది బాలురతో అక్రమంగా బాలుర ప్రయివేటు హాస్టల్ నడుపుతుంటే తమను ఎవరు అడిగేవారు లేరనుకున్నారో ఏమో గాని హాస్టల్ నిబంధనలను తమకు తప్ప ఎవరికి తెలియదనుకున్నారో ఏమో గాని గత ముడు సంవత్సరాల నుండి ప్రయివేటు బాలుర హస్టల్‌కి అవసరమైన జువైనెల్ జస్టిస్ లైసెన్సు, సేఫ్టి, ఫైర్, పంచాయతీ అనుమతులు లేకుండా కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా నిర్వహిస్తున్న హస్టల్ యాజమాన్యనికి ముడుపుల మత్తులో అధికారులు సహకరిస్తున్నారని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. సదరు హాస్టల్ పై ఎన్నో ఫిర్యాదులు వున్నా ముడుపుల మత్తులో అధికారులు చూసిచూడనట్లు వుండటంతో సదరు యాజమాన్యం ఎన్జీవో ముసుగులో అక్రమ వసూళ్ళతో హాస్టల్‌ని నడిపిస్తుందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

**ఆది నుండి అంతా అక్రమమే....** హాస్టల్ యాజమాన్యం హస్టల్ ముసుగులో పంచాయతీ అప్రువల్ లేని ఫ్లాట్లు కోనుగోలు చేసి పంచాయతీ, విద్యుత్ అధికారుల అండదండలతో అక్రమంగా విద్యుత్ కనక్షన్ పోందటమే కాక సదరు భవనానికి తూర్పు వైపున వున్న ఎస్టీ కాలనీ నుండి వచ్చే రహదారి డొంక భూమిని అక్రమించి భవన నిర్మాణం చేశారని, స్థానిక అధికారులు సహకరించటంతో ఎన్జీవో ముసుగులో హస్టల్ ఏర్పాటు చేసుకుని రొండు చేతులా సంపాయిస్తున్నారనే ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు.

**చర్యలు తీసుకోమన్నా పట్టించుకోని అధికారులు...**

సదరు హాస్టల్ పై ఫిర్యాదు అందటంతో 1 ఫిబ్రవరి 2025న రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యురాలు బత్తుల పద్మావతి సదరు వసతి గృహాన్ని సందర్శించి ఎలాంటి అనుతులు లేకుండా హస్టల్ నిర్వహిస్తున్న తీరు చూసి తక్షణమే చర్యలు తీసుకోవాలని అదేశించినా ఇంతవరకు ఏ అధికారి ఆ వైపు కన్నెత్తి చూడకపోవటం విశేషం. సదరు అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు అందాయని అందుకే వారికి సహకరిస్తున్నారని స్థానికులు చర్చించుకోవగడం గమనార్హం. సదరు హస్టల్ నందు ప్రస్తుతం వున్న బయట మండలకు చెందిన సుమారు 50 మంది బాలురకు స్థానిక స్కూల్ నందు అడ్మిషన్లు ఇవ్వటం పలు విమర్శలకు తావిస్తోంది. తల్లిదండ్రులు లేకుండా అనుమతులు లేని అక్రమ హస్టల్‌లో వుండే బాలురకు ఎలా అడ్మిషన్లు ఇస్తారని పలువురు పశ్నిస్తున్నారు. గతంలో సదరు హస్టల్‌లో ఓ విద్యార్థి పై వేడి పాలు పడటంతో హస్పిటల్ పాలు అయిన ఘటన పునరావృతం అయితే ఎవరు భాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సదరు శిశు సంక్షేమ, విద్యా, రెవెన్యూ, పోలీసు, పంచాయతీ అధికారులు స్పందించక పోవటం పలు అనుమానాలకు తావిస్తుంది. అక్రమ లేఅవుట్ కి విద్యుత్, పంచాయతీ అనుమతులు నిషేధం అయినా లక్షల్లో ముడుపులు అందటంతో అనుమతులు మంజూరయ్యేయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైన సంబందిత అధికారులు సదరు హస్టల్ పై చర్యలు తీసుకుని పంచాయతీ అనుమతులు లేని వెంచర్‌లో నిర్మించిన గృహనికి ఇచ్చిన విద్యుత్ అనుమతులను తొలగించి, హాస్టల్ నిర్వహకుల పై చర్యలు తీసుకుని సదరు విద్యార్థుల భవిష్యత్‌ని కాపాడలని స్థానికులు, ఎన్జీవోలు కోరుతూన్నారు.

**విచారణ జరుపుతాం....**

సదరు హాస్టల్ పై విచారణ జరిపి అక్రమమైతే చర్యలు తీసుకుంటామని జిల్లా స్త్రీ శిశు, సంక్షేమ శాఖ పి డి డి రాధమాదవి వెలుగు ప్రతినిధికి తెలిపారు.

# టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దామచర్ల జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 20)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు జన్మదిన వేడుకలు గుంటూరు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో దామచర్ల అభిమానులు వచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వేద పండితులు ఆశీర్వచనాలు పలుకగా, పాస్టర్ అగస్టిన్ ప్రార్థన చేశారు. నాలుగు గంటలపాటు ఎడతెరిపి లేకుండా టీడీపి నాయకులు, కార్యకర్తలు వచ్చి దామచర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్లు ఏర్పాటు చేసిన కేకును ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, (తరువాయి 4లో...)

# ఓడరేవు సేవా పన్నుల సేకరణపై అభిప్రాయ సేకరణ

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 20)

నిజాంపట్నం ఓడరేవు అభివృద్ధితో పాటు ఓడరేవు సేవా పన్నుల సేకరణపై అభిప్రాయ సేకరణ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. నిజాంపట్నం ఓడరేవు అభివృద్ధి జిల్లా సలహా మండలి సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. నిజాంపట్నం ఓడరేవును అంతర్జాతీయ ప్రమాణాలతో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని కలెక్టర్ చెప్పారు. సాగరమాల పథకం కింద ఏపీ మ్యారీ టైం బోర్డు సంయుక్తంగా నిజాంపట్నం ఓడరేవును అభివృద్ధి చేస్తుందన్నారు. మత్స్యకారుల వేట సామర్థ్యం పెంచడం, మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి పెంచడమే లక్ష్యంతో అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. జీవో ఎంఎస్ నెంబర్ 22 ఆధారంగా సేవా పన్ను వసూలు కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. మత్స్యకారులకు అత్యాధునికమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, నిర్వహణ, పర్యవేక్షణ కొరకు సేవ పన్ను వసూలుపై అభిప్రాయ సేకరణ చేపడుతుందన్నారు. మత్స్యకారుల వేట, బోట్ల నిర్వహణ, మౌలిక సదుపాయాలు, వసతుల కల్పన నిర్వహణపై 22 రకాల విభాగాలకు సేవ పన్ను ఎంత విధించాలో మత్స్యకారులు తమ అభిప్రాయాలను వెల్లడించాలని కోరారు. మత్స్యకారులు తమ సంఘాలతో చర్చించుకుని లిఖితపూర్వకంగా తమ అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు. నిజాంపట్నం ఓడరేవును అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఇందు కొరకు ఎనిమిది మందితో జిల్లా స్థాయి సలహా మండలి కమిటీ ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఓడరేవు పర్యవేక్షణ, పరిశుభ్రత, సేవ పన్ను వసూలు అంశాలను కార్య నిర్వహణ కమిటీ పర్యవేక్షిస్తుందన్నారు. జిల్లాస్థాయిలో మరో ఏడుగురితో కమిటీ ఏర్పాటు అయిందని, ఈ కమిటీకి చైర్మన్‌గా ఏపీ మారిటైం బోర్డు కన్వేజరేటర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారన్నారు. 375 నాటికల్ మైల్స్ వరకు సముద్రంలో వేట సాగించడానికి అనుమతి ఉందన్నారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో మత్స్యశాఖ జెడి గాలి దేముడు, ఏపీ మారిటైం బోర్డు కన్వేజరేటర్ బివిఎన్ మూర్తి, జిల్లా మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు కన్నా భూశంకర్, (తరువాయి 4లో...)

# చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

### వ్యవసాయ సీజన్ నాటికి సబ్ స్టేషన్ల నిర్మాణం పూర్తి

### లో ఓల్టేజ్‌కు చెక్ పెట్టేందుకు రూ.800 కోట్లతో 250 సబ్ స్టేషన్లు

### రాష్ట్ర వ్యాప్తంగా రూ.6 వేల కోట్లతో

### విద్యుత్ సరఫరా వ్యవస్థను నిర్మాణం

### గత ప్రభుత్వం రూ.30 వేల కోట్ల భారం విద్యుత్ శాఖ పై వేసింది

### కూటమి ప్రభుత్వం ట్రూ డన్ ద్వారా 13 పైసలు తగ్గించింది

### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 20)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.6 వేల కోట్ల వ్యయంతో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తున్నామని పేర్కొన్నారు. లో ఓల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా రూ.800 కోట్లతో ఇప్పటివరకు 250 సబ్ స్టేషన్లను నిర్మించినట్లు మంత్రి వెల్లడించారు. రాబోయే వ్యవసాయ సీజన్ నాటికి జిల్లాలోని అన్ని సబ్ స్టేషన్ల నిర్మాణం పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. గత ప్రభుత్వం విద్యుత్ శాఖపై (తరువాయి 4లో...)

# ఆక్రమణలు తొలగిస్తున్న అధికారులు

## రెండవ రోజు కొనసాగింపు

**హద్దుదాటితే తొలుత హెచ్చరిక, ఆతరువాత చర్యలు**
**దగ్గరుండి పరిశీలిస్తున్న నగర కమీషనర్ మారుతీరావు**



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 20)**
మార్కాపురం జిల్లా పొదిలి నగర పంచాయితీ రహదారులపై గతంలో సూచించిన హద్దులు దాటి ముందుకు వచ్చిన షాపుల నిర్మాణాలను నూతన కమీషనర్ మారుతీరావు దగ్గరుండి తొలగిస్తున్నారు. దుకాణాదారులు తమకు నిర్ణయించిన హద్దులు దాటి బయటకు రావద్దని దాని వల్ల ట్రాఫిక్ ,పాదచారులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. తెల్లవారుజామునుంచే రొడ్లపై ముందుకు వచ్చిన నిర్మణాలను తొలగించారు. కొంతమంది వ్యాపారస్తులకు హెచ్చరికలు చేసిన వినకపొవడంతో చర్యలకు దిగవలసిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వ్యాపారం చేసుకొవచ్చని జఠిలమైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో నిర్ణయించిన హద్దుదాటి ముందుకు రావద్దని హెచ్చరించారు.

# మంటల్లో ప్రభుత్వ మందులు


## పేదలకు అందని వైద్యం

**వేళపాల పాటించని సిబ్బంది**
**వైద్యశాలకు తాళాలు?**
**ఆలస్యంగా వెలుగు చూసిన సంఘటన**
**కనపడని వైద్యాధికారుల పర్యవేక్షణ**




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 20)**
మర్రిపూడి మండలం కాకర్ల ప్రాథమిక వైద్యశాల సిబ్బంది పరిస్ధితి దారుణంగా ఉంది. ప్రభుత్వం కోట్ల రూపాయల వ్యయంతో పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో కృషి చేస్తుంటే అధికారులు అందుకు అనుగుణంగా స్పందించడం లేదన్న ఆరొపణలు వెల్లువెత్తున్నాయి. గత ఆదివారం పేదలకు అందిచాల్సిన మెడిసిన్ ఏ కారణలతోనైన నిబందనలకు విరుద్దంగా మందులను కాల్చివేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిబందనల మేరకు బయొగ్రిడ్ ద్వారా గాని లేదా మెడిసిన్ వ్యలను సేకరించే వారిద్వారా బయటకి వెళ్ళవలసి ఉండగా తేది ముగిసిన మందులు యధేచ్చగా దహనం చేయడం చర్చనీయాంశంగా మారింది. వైద్యులు అందుబాటులో లేక తూతూమంత్రంగా వైద్యశాల తెరిచి ఉదయం 11 గంటలకే సిబ్బంది ఇంఢ్లకు వెళ్ళి పొతున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పేదలకు సరైన వైద్యం అందిచాలని, నిబంధనలకు విరుద్ధంగా మందులను కాల్చిన సిబ్బంది పై విచారణ జరపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే దామచర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శాసనాల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)
ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషిచేస్తున్న నిస్వార్ధ ప్రజానాయకులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావుకి టీడీపీ రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయనను ఎమ్మెల్యే నివాసంలో కలిసి బొకే అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం







రూ. 30 వేల కోట్ల భారం మోపిందని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం ట్రూ డన్ విధానంలో 13 పైసలు తగ్గించిందని స్పష్టం చేశారు. అంతేగాకుండా ఇటీవల ప్రజల మీద భారం పడకుండా డిస్కంలకు రూ.4 వేల కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. మంగళవారం మార్కాపురం జిల్లా కనిగిరిలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డిలతో కలిసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా కనిగిరిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటీవల రూ.1.30 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్డును మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. అలాగే పీ.సీ పల్లి మండలం మురుగుమ్మిలో రూ.4 కోట్లతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్‌కు మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. కనిగిరిలో అభివృద్ధిలో భాగంగా రూ.6 కోట్లతో నిర్మించిన పెద్దఇర్లపాడు నుంచి మాలకొండ రోడ్డును మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. గతంలో జగన్ రెడ్డి హయాంలో కనీసం ఒక్క కిలోమీటరు రోడ్డు కూడా వేయలేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. అదే విధంగా పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధికి రూ.2 వేల కోట్ల నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, విద్యుత్ రంగ పటిష్టత, గ్రామీణ రహదారుల విస్తరణే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు.



నూతన డివిజనల్ ఆఫీసులను మంజూరు చేసిన మంత్రి గొట్టిపాటి

మార్కాపురం జిల్లా కనిగిరిలో పర్యటన సందర్భంగా విద్యుత్ శాఖకు చెందిన శిథిలావస్థకు చేరిన డివిజన్ ఆఫీసును గొట్టిపాటి రవి కుమార్ మంత్రి పరిశీలించారు. కార్యాలయ భవనం దయనీయ స్థితిలో ఉన్న తీరును గమనించిన మంత్రి, అక్కడి పరిస్థితులపై ఉన్నతాధికారులతో వెంటనే మాట్లాడారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే ఆధునిక మౌలిక సదుపాయాలు అవసరమని పేర్కొంటూ, కనిగిరిలో కొత్త విద్యుత్ శాఖ డివిజన్ ఆఫీసు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు 30 రోజుల్లో టెండర్ ప్రక్రియను పూర్తి చేసి, కొత్త భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు. అనంతరం పామూరు మండలంలోని అయ్యవారిపల్లిలో ఎన్‌టిఆర్ విగ్రహాన్ని, నూతనంగా




నిర్మించిన బస్ షెల్టర్‌ను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, కనిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, టిడిపి నాయకులు హనుమారెడ్డి, కడప ఓబుల్‌రెడ్డి, షరీఫ్, పామూరు మండల పార్టీ అద్యక్షులు బొల్లా నరసింహారావు, రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్, పువ్వాడి వెంకటేశ్వర్లు, జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దామచర్ల జన్మదిన వేడుకలు







టీడీపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, నగర అధ్యక్షుడు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి వెంకట్, కార్పొరేటర్ తిప్పరపల్లి రవితేజ, రమణయ్య, అబ్బూరి శ్రీనివాసరావు, తదితర కార్పొరేటర్లు దామచర్లకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మాగుంట శ్రీనివాసులరెడ్డి ఎమ్మెల్యే దామచర్లతో కేక్ కట్ చేయించారు. అనంతరం మాగుంట మాట్లాడుతూ వచ్చే పుట్టినరోజు నాడు జనార్దన్ మంత్రిగా కేక్ కట్ చేయాలని ఆకాంక్షించారు. ఒంగోలు నగర అభివృద్ధిలో తనవంతు కృషి చేస్తున్న దామచర్లను అభినందించారు. తమ కుటుంబానికి, దామచర్ల కుటుంబానికి ఉన్న అనుబంధం గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో తన కుమారుడు రాఘవరెడ్డి మీతో కలిసి పని చేస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో మండవ మురళీకృష్ణ, ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శభాష్ రాజాబాబు..! ప్రకాశం కలెక్టర్‌కు ప్రత్యేక అవార్డు

బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్స్ 2025కు ఎంపిక చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. 2002 ఎస్ఐఆర్ డేటాతో 2026 ఎస్ఐఆర్ డేటాను సరిపోల్చటంలో కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈ నెల 25న విజయవాడలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును కలెక్టర్ అందుకోనున్నారు.

# ఓడరేవు సేవా పన్నుల సేకరణపై అభిప్రాయ సేకరణ



స్వర్ణాంధ్ర మెకనైజ్డ్ బోట్ల యజమానుల సంఘం జిల్లా అధ్యక్షులు బి రామకృష్ణ, మొగదారమ్మ తల్లి బోట్ల యజమానుల సంఘం జిల్లా అధ్యక్షులు మోపిదేవి శ్రీనివాసరావు, మత్స్యశాఖ ఏడి సైదా, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాల్లో అభివృద్ధి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**






**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 20)**
పర్యాటక ప్రాంతాలలో తాగునీరు, పారిశుధ్యం, సంరక్షణ అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. గ్రామీణ పర్యాటక ప్రాంతాల తాగునీటి సరఫరా పారిశుద్ధ్య సదుపాయాల కల్పన స్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. బీచ్‌ల వద్ద పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంరక్షణ కల్పించాల్సిన బాధ్యత అధికారులు, రిసార్ట్స్ నిర్వాహకులపై ఉందని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లాలోని రిసార్ట్స్ మొత్తాన్ని తనిఖీలు, ఆడిట్ లు చేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. రిసార్ట్స్ అన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో నడపాలని సూచించారు. ప్రతి రిసార్ట్స్ కు ఒక లైఫ్ గార్డు ఉండాలని, పర్యాటకలు ఉండే ప్రతి గది కి రెండు లైఫ్ జాకెట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎన్ని రిసార్ట్స్ ఏర్పాటయ్యాయి, ఎన్ని గదులు ఉన్నాయి, అగ్నిమాపక శాఖ నుంచి ఎనచవతీతీచసి, విద్యుత్ శాఖ నుంచి ఎన్ ఓ సి ఉందా, సీసీ కెమెరాలు, వీధి విద్యుత్ దీపాలు ఉన్నాయా అనే ఏడు అంశాలపై సమగ్ర వివరాలు నివేదించాలన్నారు. జిల్లాకు పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి రిసార్ట్స్, లాడ్జి ల వద్ద ఫిర్యాదుల పెట్టే ఉంచాలన్నారు. నిబంధన ప్రకారం అన్ని సదుపాయాలు రిసార్ట్స్ లలో ఉండాలని ఆదేశించారు. బాపట్ల జిల్లాలోని రిసార్ట్స్ ల వద్ద పర్యాటకులకు అందుతున్న సేవలు, మౌలిక సదుపాయాలపై ర్యాంకింగ్ ఇస్తామని కలెక్టర్ ప్రకటించారు. బాపట్లను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడానికి ఎస్ఐపిబిలో మాస్టర్ ప్లాన్ రూపొందించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి నివేదిక అందజేశామన్నారు. బాపట్ల జిల్లా పర్యాటక రంగంగా అభివృద్ధి జరుగుతుందని, 2026 సంవత్సరంలోనే చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం సంతరించుకోనుందని వివరించారు. పారిశుద్ధ్యం సరిగా లేకపోతే ప్రజల ఆరోగ్యం, భూగర్భ జలాలకు నష్టం వాటిల్లుతుందన్నారు. పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణ కల్పించేలా పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. అలాగే బీచ్ లకు వచ్చే మహిళలకు సంరక్షణ చాలా ముఖ్యమన్నారు. ఆడపిల్లలను హేళన చేసినా, లైంగిక వేధింపులకు పాల్పడినా, ఇతర దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పర్యాటకులను అతిధులుగా భావించి మంచి సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాకు మంచి పేరు తెచ్చే బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం, రిసార్ట్స్ యజమానులు, సిబ్బందిపై ఉందన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎసచవతీతీచ అనంతరాజు, కమిటీలోని అనుబంధ శాఖల అధికారులు, రిసార్ట్స్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారుల రక్షణ, భద్రతే లక్ష్యంగా శక్తి బృందాలు క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేయాలి

## ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు పోలీస్ అధికారులు, శక్తి బృందాలతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 20)

మహిళలు, చిన్నారుల రక్షణ, భద్రతను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఒంగోలు, దర్శి, కందుకూరు, కనిగిరి, మార్కాపురం సబ్‌డివిజన్‌ల డీఎస్పీలు, శక్తి బృందాలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శక్తి బృందాల విధులు, శక్తి యాప్ డౌన్‌లోడ్ ప్రక్రియ, మహిళల భద్రత, గంజాయి,మాదకద్రవ్యాల నియంత్రణ వంటి అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా శక్తి బృందాలు గ్రామ, వార్డు పరిధిలోని బస్టాండ్లు, ఆర్టీసీ కాంప్లెక్సులు, రైల్వే స్టేషన్లు, ముఖ్య కూడళ్లు, ఈవ్‌టీజింగ్ జరుగుతున్న ప్రదేశాలు, పాఠశాలలు, కళాశాలల వద్ద నిరంతరం పర్యటిస్తూ మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ఏ సమస్య ఎదురైనా వెంటనే పరిష్కరించే విధంగా పని చేయాలని సూచించారు. మహిళలు,




విద్యార్థినుల భద్రత కోసం శక్తి యాప్ ప్రాముఖ్యత, అందులో లభించే సేవలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు, మహిళలు మరియు ప్రజలకు శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించి, వారి మొబైల్ ఫోన్లలో శక్తి యాప్ ఇన్‌స్టాల్ చేయించి, పోలీస్ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. మహిళలపై వేధింపులు జరిగే ప్రాంతాలు, ఆకతాయిల సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మహిళలు, బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, వారికి భద్రతతో కూడిన స్వేచ్ఛను కల్పించడమే శక్తి బృందాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నేరాలను అరికట్టడమే కాకుండా, మహిళలకు భద్రతా సూచనలు ఇవ్వడం, హెల్ప్?లైన్ నంబర్లపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వాటికి సంబంధించిన చట్టాలు, శిక్షలపై ప్రజలకు, యువతకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పోక్సో కేసులకు సంబంధించిన బాధితుల ఇళ్లను సందర్శించి, వారికి ధైర్యం, నమ్మకం, భరోసా కల్పించే విధంగా విధులు నిర్వహించాలన్నారు. శక్తి టీములు, మహిళా పోలీస్‌లు, డ్వాక్రా మహిళలు సమన్వయంతో మహిళలకు ఉన్న చట్టపరమైన హక్కులు, రక్షణ చట్టాలు, శక్తి యాప్ గురించి వివరించాలని, శక్తి టీమ్ సభ్యులు, గ్రామ పోలీసులతో కలిసి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు స్వీయ రక్షణ, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, శక్తి వారియర్స్ ద్వారా సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శక్తి కాల్స్, డయల్ 100/112, ఉమెన్ హెల్ప్‌లైన్ 181 ద్వారా ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత పోలీసులు చురుకుగా స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వాసవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి

## శ్రీ వాసవి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 20)

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా కందుకూరు పట్టణంలోని పెద్ద బజారు నందు ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వాసవి అమ్మవారికి అధికారికంగా పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వం తరఫున గత సంవత్సరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమ్మవారికి అధికారికంగా ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించారని గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గోదావరి జిల్లాల్లో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు అమరజీవి జలధార అని నామకరణం చేయడం ఇది శుభ సూచికమని అన్నారు. అమరావతిలో అమరజీ స్మృతి వనానికి 7 ఎకరాలు స్థలాన్ని కేటాయించి, అందులో 58 అడుగుల అమర జీవి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయించడం అమరజీవిని గౌరవించుకోవడమేనని అన్నారు. పెనుగొండను వాసవి పెనుగొండ గా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు కందుకూరు నియోజకవర్గ ప్రజలకు, కూటమి ప్రభుత్వానికి ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి ఆకాంక్షించారు. అంతకుముందు ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు ఆలయం ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహం ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో, మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును ఆలయ కమిటీ, ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, చక్కా వెంకట కేశవరావు, కోటా కిషోర్ బాబు, కాకుమాని ప్రవీణ్ కుమార్, కంకణాల వెంకటేశ్వర్లు, కొత్త వెంకటేశ్వర్లు, గుర్రం అల్లూరయ్య, చిన్న అల్లూరయ్య, పబ్బిశెట్టి వరదరాజ, ఇస్కాల మధు, మురారిశెట్టి వెంకటేష్ దేసు వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ఉన్నం వీరాస్వామి, చిలకపాటి మధుబాబు, పోకూరి రాంబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# శివం శరణాలయంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పుట్టినరోజు వేడుక

## పేదలకు బియ్యం, నిత్యవసర వస్తువులు వితరణ, అన్నదానం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు జన్మదినోత్సవం సందర్భంగా శివం పౌండేషన్ చైర్మన్ గోల్లపూడి శ్రీహరి ఆధ్వర్యంలో ఒంగోలు సంతపేట లోని శివం శరణాలయం నందు వృద్ధులు అనాధలు పేదల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు తాసిల్దార్ పిన్నిక మధుసూదన్ రావు చేతుల మీదగా పేదలకు బియ్యం నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు అన్నదానం నిర్వహించి ఆయన మాట్లాడుతూ మన శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పుట్టినరోజు సేవా కార్యక్రమాలు ద్వారా శివం పౌండేషన్ జరిపి పేదలకు అండగా నిలవడం మానవత్వంతో కూడిన మంచి కార్యక్రమం అని తెలిపారు. గుండ్లకమ్మ సామాజిక సాహిత్య సేవా సమైక్య అధ్యక్షులు మండవ సుబ్బారావు మాట్లాడుతూ ఒంగోలు నగరాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న మా జనార్ధన అన్నకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు అని తెలిపారు ఈ సేవ కార్యక్రమంలో శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి మానవతా సేవా సంస్థ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, చెరుకూరి ఆదిలక్ష్మీ, పునుగుపాటి వెంకటేశ్వర్లు, గుదె గాలిరెడ్డి, బైనబోయిన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం





(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 20)

మాజీ మంత్రి శిద్దా లక్ష్మి పద్మావతి, శిద్దా పాండురంగరావు దంపతులు, శిద్దా కుటుంబ సభ్యులు, భక్తుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవ కార్యక్రమం మంగళవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు వెంకట హరి కుమారా చార్యులు, ఆధ్వర్యంలో శ్రీ వాసవి అమ్మవారికి పంచామృత, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు, అలంకరణ నిర్వహించారు. చీమకుర్తి ఆర్యవైశ్య మహిళలచే సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణం, శ్రీ హనుమాన్ చాలిశా, సంకీర్తనలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం సందర్భంగా శిద్దా లక్ష్మీ పద్మావతి వాసవి మహిళలతో కలసి క్షేత్రంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి విశేష పూజలు నైవేద్యం సమర్పించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. చీమకుర్తికి చెందిన ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుంకుమ పూజ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా పాండురంగారావు దంపతులు, వారి కుటుంబ సభ్యులు, శిద్దా పెద్దబాబు దంపతులు, శిద్దా సాయిబాబు, శిద్దా వెంకట ప్రసాద్ దంపతులు, కూరపాటి సుబ్బారావు దంపతులు, పల్లపోతు పద్మ, ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలు సువర్ణ, ఏ అరుణ, వాసవి యూత్ సభ్యులు పాల్గొన్నారు. శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు వాహన సౌకర్యం, అన్న సంతర్పణ అందచేశారు.



# నిధులు దుర్వినియోగం పై విచారణ చేపడతాం

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 20)

పెద్దారవీడు మండలం ఎస్ కొత్తపల్లి గ్రామంలో పంచాయతీ నిధులు వివిధ రూపాల్లో సుమారు రూ.10 లక్షల మేర దుర్వినియోగం అయ్యాయని గ్రామస్థులు పలువురు మంగళవారం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు కు పిజిఆర్ఎస్‌లో లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. గ్రామంలో గత పాలనలో జరిగిన పనులకు సంబంధించి పంచాయతీ నిధులు గ్రామ సర్పంచ్ ఏ పనులు చేయకుండా నిధులు మార్చుకుంటున్నారని తెలిపారు. దీని పై స్పందించన కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ పంచాయతీ నిధుల పై విచారణ చేయించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.







# పదో తరగతి విద్యార్థులకు అండగా ఎస్టీయూ ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జనవరి 20)

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల విజయానికి తోడ్పాటునందించేలా స్టేట్ టీచర్స్ యూనియన్ తర్లుపాడు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత స్టడీ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దాతల సహకారంతో ఈ మెటీరియల్‌ను అందజేశారు. ఎస్టీయూ మండల అధ్యక్షులు కశెట్టి జగన్ బాబు అధ్యక్షతన, జనరల్ సెక్రటరీ షేక్ నజీర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎర్రయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎర్రయ్య మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ముందుకు వచ్చిన దాతలు లయన్స్ క్లబ్ టి రామకృష్ణ, బివి రంగయ్య, కమలా పాఠశాల, డాక్టర్ కె స్వాతి, ఎన్ఎస్ ఎడ్యుకేషన్, గంగిశెట్టి కిరణ్, గుంపల్లి రత్నం శెట్టి, జవ్వాజి విజయ లక్ష్మి, ముక్కర అశోక్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువులో రాణించాలని, వారి సంకల్పం గొప్పదని కొనియాడారు. విద్యార్థుల కోసం ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన ఎస్టీయూ మండల అధ్యక్షులు కశెట్టి జగన్ బాబును జిల్లా అధ్యక్షులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిత్యం సమాజ సేవలో ప్రధానోపాధ్యాయులు కసెట్టి జగన్







(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జనవరి 20)

మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 360 మంది 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టేడి మెటీరియల్ అందించడం జరిగింది. ప్రతి ఒక్కరికి మంచి మార్కులు రావాలని ఉద్దేశంతో ఒక్కొక్క పుస్తకం 70 రూపాయలు విలువ గల మొత్తం 360 పుస్తకాలు దాతల సహకారం తీసుకొని ఉచితంగా జగన్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మొదటగా తర్లపాడు జడ్పీ హైస్కూల్లో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రయ్య ,అలాగే దాతలు లైన్స్ క్లబ్ అధ్యక్షులు టీవీ రామకృష్ణారావు, లైన్స్ క్లబ్ కోశాధికారి బివి రంగయ్య, అలాగే వాసవి క్లబ్ మాజీ గవర్నర్ గంగిశెట్టి కిరణ్ కుమార్, నెక్ట్స యు తర్లపాడు మండల ప్రధాన కార్యదర్శి షేక్ నజీర్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్ , టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలైనటువంటి జగన్, రామకృష్ణారావు



రంగయ్య, కిరణ్ కుమార్ లను ప్రధానోపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్లో దాదాపుగా ఆర్థికంగా వెనుకబడిన పిల్లలు ఉంటారని భావించి అందరికీ ఉచితంగా ఇవ్వాలని ఉద్దేశంతో వారి మిత్రుల ఆర్థిక సహకారం ద్వారా ఈ పుస్తకాలను అందించాలని తెలియజేశారు. ఈ మెటీరియల్ నుంచి పోయిన సంవత్సరం 80% మార్కులు వచ్చాయని తెలియజేశారు. ఈసారి వంద మార్కులకు వచ్చే విధంగా పుస్తకాన్ని రూపొందించడం జరిగిందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగపరుచుకొని మంచి మార్కులతో స్కూలుకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరినారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణారావు, మాట్లాడుతూ అసెట్టి జగన్ ప్రతినిత్యం సమాజానికి ఏదో ఒకటి చేయాలని తపనతో మాలాంటి అందరిని సమన్వయపరచుకొని సేవా కార్యక్రమాలు చేస్తుండడం చాలా గర్వించదగ్గ విషయమని తెలియజేశారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ రంగయ్య, మాట్లాడుతూ జగన్ చేసే సేవ కార్యక్రమాలు మా అందరికీ ఆదర్శనీయంగా ఉంటాయి. అంతేగాక ప్రతి ఒక్కరికి మేలు చేసే విధంగా అతను ఆలోచనలు ఉంటాయని ఈ సందర్భంగా అభినందించడం జరిగింది.

## ఇంటూరి నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపిన నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 20)

కందుకూరు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన, కందుకూరు మండలం ఓగూరు గ్రామానికి చెందిన అల్లం వెంకటేశ్వర్లు ... ఈరోజు కందుకూరులోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. తనను నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడిగా పనిచేసే అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయనను శాలువాతో సత్కరించారు. నియోజకవర్గంలో రైతుల సమస్యలను తెలుసుకుని వారికి అండగా నిలవాలని అల్లం వెంకటేశ్వర్లుకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఓగూరు తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు భోగినేని వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు రాయపాటి శ్రీనివాసరావు, చల్లా కొండయ్య, పచ్చవ తిరుపతి స్వామి ఆంద్రా వెంకటేశ్వర్లు, ఏపూరి మనోహర్, పల్లె రఘు తానికొండ ప్రతాప్, దివి హరికృష్ణ, కొల్లూరి అశోక్ తొట్టెంపూడి సురేష్, చల్లా మహేంద్ర, చల్లా కళ్యాణ్, పొటికలపూడి వంశీ, భోగినేని సురేష్ పిటికీటి మాధవ చల్లా వెంకటేశ్వర్లు, దివి ప్రసాద్, దివి శ్రీకాంత్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## శనగపంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 20)

మండలంలోని చింతగుంపల, గోనసపూడి గ్రామాల నందు ఆర్ఏఆర్ఎస్ లాం-ఫామ్ గుంటూరు శాస్త్రవేత్తలు, చీరాల సహాయ వ్యవసాయ సంచాలకుల ఆద్వర్యంలో క్షేత్రస్థాయిలో శనగపంటను పరిశీలించారు. ఈ క్షేత్ర సందర్శనలో పప్పుధాన్యాల ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ డి మోహన్‌రెడ్డి, పెథాలజీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పి కిషోర్ వర్మ, ఎన్టమొగి ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ గోపాలస్వామి, చీరాల సహయ వ్యవసాయ సంచాలకులు రత్నకుమారి పాల్గొని రైతులు తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలను వివరించారు. వారు మాట్లాడుతూ శనగ పైరులో అక్కడక్కడ సుడులు సుడులుగా పైరు ఎండుతుందని, ఇది భూమిలోని శిలీంద్రాలు వలన, కొంత వేరు భాగము కుళ్ళి పోవడము వలన జరుగుతున్నారు. దీని నివారణకు పంట వేయబోయే 15 రోజుల ముందే 90 కేజీలు పశువుల ఎరువులో 10 కేజీల వేప పిండి మరియు 2 కేజీల ట్రికోడర్మా విరిడి (జీవ సిలీంద్ర నాశిని) కలుపుకొని నీడలో ఉంచి గోనెపట్ట కప్పి రోజు నీళ్లతో తడుపుకుంటూ 15 రోజుల తరవాత ఈలాంటి మిశ్రమాన్ని 200 కేజీలు భూమిలో వేసుకుంటే ఈ తెగులును నియంత్రించుకోవచ్చని తెలిపారు. అలానే వేరుకుళ్లు తెగులును తట్టుకునే రకాలను సాగు చేసుకోవాలని మరియు పంట మార్పిడి చేసుకోవాలని రైతులకు సూచించారు.

## కంభం చెరువు ప్రాంగణంలో బహిరంగ మద్యం తాగే వారి పై పోలీసుల చర్యలు

### శుభ్రత కార్యక్రమం నిర్వహణ







(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 20)

కంభం చెరువు (ట్యాంక్) ప్రాంతం యాత్రికులు, స్థానిక గ్రామస్తులు తరచుగా సందర్శించే ప్రముఖ విహార ప్రదేశంగా గుర్తింపు పొందింది. అయితే ఇటీవల కొందరు వ్యక్తులు చెరువు ప్రవేశద్వారం వద్ద, పరిసర ప్రాంతాల్లో బహిరంగంగా మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. చెరువు ప్రాంగణంలో మద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు, పేపర్ ప్లేట్లు తదితర చెత్త విస్తారంగా పడివుండటంతో సందర్శకులకు ఇబ్బందులు కలగడంతో పాటు



పరిసరాలు అశుభ్రంగా మారాయి. మార్కాపురం జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కంభం సీఐ కె మల్లికార్జున, కంభం ఎస్ఐ ఏ శివకృష్ణారెడ్డి చెరువు ప్రాంగణాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. దీనిలో భాగంగా మంగళవారం చెరువు ప్రాంగణంలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న వ్యక్తులను పోలీసు సిబ్బంది పట్టుకొని చట్టపరమైన చర్యలు చేపట్టారు. అనంతరం బహిరంగంగా మద్యం సేవిస్తున్న వ్యక్తులు, పంచాయితీ కార్మికులు, స్థానిక గ్రామస్తుల సహకారంతో చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తను పూర్తిగా తొలగించి శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక గ్రామస్తులు స్వచ్ఛందంగా సహకరించడం అభినందనీయమని పోలీసులు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగడంతో పాటు పరిసరాల పరిశుభ్రత దెబ్బతింటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎవరైనా బహిరంగంగా మద్యం సేవించినట్లయితే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కంభం చెరువు వంటి ప్రజా ప్రదేశాలను అందరూ బాధ్యతతో ఉపయోగించుకోవాలని, పరిశుభ్రతను కాపాడటంలో పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పైరెడ్డిపాలెంలో పొలం పిలుస్తోంది

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 20)



మండలంలోని పైరెడ్డి పాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం వి రాము ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ ఈ నిర్మలా కుమారి మాట్లాడుతూ కంది, శనగ పంటలో రైతులు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. రైతులు తప్పనిసరిగా రైతు సేవకేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా మీ ఆధార్ కార్డు, పట్టాదారు పాసు బుక్ ఆధారంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొన్నచో వారికీ ఒక యూనిక్యూ నెంబర్ వస్తుందని తద్వారా రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖ ద్వారా అన్నీ పథకాలు లబ్ధి పొందవచ్చునని తెలిపారు. కంది పంటలో మారుకా మచ్చల పురుగు నివారణకు గూళ్ళు ఎక్కువగా కనిపిస్తే తయోడికార్బ్ 300 గ్రాములు ఒక ఎకరాకు లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా ఇండాక్సి కార్బ్ 200 మి.లి. ఒక ఎకరా డై క్లోరోవాస్ 1.0 మి.లి ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. రసాయనక ఎరువులు తగ్గించి పచ్చిరొట్ట ఎరువులను వేసుకొని భూమిలో సేంద్రీయ కర్బనం పెంచుకోవాలని, ఒకే పంట మీద ఆధారపడకుండా ఆదాయం వచ్చే చిరుధాన్యాలను పండించుకోవాలని సూచించారు. రైతులకు అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, పై పాటుగా యూరియా ఎరువులకు బదులు నానో యూరియా, డిఏపికి బదులు నానో డిఏపి వాడాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి వి రాము మాట్లాడుతూ రైతులందరూ వేసిన పంటలన్నింటికీ పంట నమోదు గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు వై సుష్మ, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## జొన్నతాళి రోడ్డును నెల రోజుల్లో పూర్తి చేయాలి

### రూ.20 లక్షలతో బొడ్రాయి-మార్టూరు రోడ్డు మంజూరు


### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 20)

జొన్నతాళి గ్రామంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను నెల రోజుల లోపు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం జొన్నతాళిలో పర్యటించిన ఎమ్మెల్యే ఏలూరి నూతనంగా మంజూరైన రోడ్డు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ప్రజలకు దీర్ఘకాలంగా ఉపయోగపడేలా పనులు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రూ.20 లక్షల వ్యయంతో బొడ్రాయి నుంచి మార్టూరు వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ఈ రోడ్డు పూర్తయితే గ్రామస్తుల రాకపోకలకు మరింత సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం జొన్నతాళి గ్రామానికి చెందిన కొండ్రగుంట వెంకట్రావును ఎమ్మెల్యే ఏలూరి పరామర్శించారు. అలాగే ద్రోణాదులకు చెందిన విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షుడు అశోక్‌ను పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కేపీ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 20)

రాయవరం గ్రామంలో వెలసిన శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవం సందర్భంగా మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మార్కాపురం మండల ఉపాధ్యక్షులు దేవేన్ల మల్లయ్య, మాజీ ఎంపిటిసి బత్తుల వెంకటేశ్వర్లు, శ్రీను, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 26న అంబేద్కర్‌ని స్మరిస్తూ రిపబ్లిక్ డే ఉత్సవాలు అధికారకంగా నిర్వహించాలి

## దళిత నేత నీలం నాగేంద్ర రావు డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)

ఈ నెల 26న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ను స్మరిస్తూ రిపబ్లిక్ డే ఉత్సవాలు అధికారకంగా నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం నవంబర్ 26వ తారీఖున అధికారికంగా జరిపిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ అధికారులు రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26వ తారీఖున మాత్రం రాజ్యాంగ నిర్మాతను విస్మరించి రిపబ్లిక్ డే పేరుట ఉత్సవాలు జరపటం మనువాదం అన్నారు. 1949 నవంబర్ 26వ తారీఖున భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచనా కమిటీ చైర్మన్గా అప్పటి ప్రధానమంత్రి నెహ్రూ తదితరులకు భారత రాజ్యాంగాన్ని అందించగా ఆరోజే ఆమోదించారన్నారు. దాన్ని అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవంగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. సరిగా రెండు నెలల తర్వాత1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును రిపబ్లిక్ డే గా లేదా గణతంత్ర దినోత్సవంగా పిలుస్తున్నామన్నారు. కానీ ప్రపంచ మేధావి, ప్రపంచ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు శ్రమించి భారత రాజ్యాంగాన్ని పూర్తి చేశారన్నారు. భారతదేశంలోని వివిధ మతాలు, కులాలు, ప్రాంతాలు, సంస్కృతులు, సంస్థానాలు, తెగలు మధ్య సమతుల్యత పాటిస్తూ భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ప్రపంచ దర్శినికుడు అంబేద్కర్ భారతదేశంలో ఎల్లవేళలా కొనసాగుతున్న మనస్మృతి మనువాదం స్థానంలో మానవ హక్కులతో కూడిన భారత రాజ్యాంగాన్ని రూపొందించిన భారత రాజ్యాంగ పిత



అంబేద్కర్ మాత్రమేనన్నారు. కానీ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నుండి అనేక మనువాద పార్టీలు అధికారంలోకి వచ్చి అంబేద్కర్ రాజ్యాంగ అమలు దినోత్సవం అయినా జనవరి 26న రిపబ్లిక్ డే ఉత్సవాలను కూడా అంబేద్కర్‌ను విస్మరించి అంబేద్కర్ కు నివాళులర్పించకుండా, అంబేద్కర్ పేరు లేకుండా, అంబేద్కర్ విగ్రహాలకు దండలు వేయకుండా, అంబేద్కర్ పట్ల అంటరానితనం పాటించారన్నారు. రిపబ్లిక్ డే రోజు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో అంబేద్కర్ బదులు, భారత చిత్రమాత ఫోటో పెట్టి బడి పిల్లల చేత డాన్సులు వేయిస్తున్నారన్నారు. ఈ క్రమంలో దళిత సంఘాలు ఆందోళనలతో కేంద్ర ప్రభుత్వం 2015లో రిపబ్లిక్ డే ను అంబేద్కర్ రిపబ్లిక్ డే గా జరపాలని డిమాండ్‌ను పక్కదారి పట్టిస్తూ అంబేద్కర్ రాజ్యాంగం అమలులోకి వచ్చిన నవంబర్ 26వ తేదీని అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవంగా 2015 వ సంవత్సరంలో ప్రకటించారన్నారు. ఆ ప్రకారం నవంబర్ 26న అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం రాజ్యాంగ పీఠిక పఠనం ప్రభుత్వ కార్యాలయాల్లో జరుపుతున్నారన్నారు. కానీ అంబేద్కర్ రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 రిపబ్లిక్ డే మాత్రం అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించడం కానీ, ప్రభుత్వ కార్యక్రమాలలో గాని, రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్లు కూడా రిపబ్లిక్ డే రోజు అంబేద్కర్ పేరు ఉచ్చరించడం లేదన్నారు. రిపబ్లిక్ డే రోజు అంబేద్కర్‌ను విస్మరించడం భారతదేశ మనువాదానికి, మనువాద పాలనకు నిదర్శనమన్నారు. కావున ఈ నెల 26న జరిగే రిపబ్లిక్ డే ఉత్సవాలలో అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించడం, పెరేడ్ గ్రౌండ్స్‌లో భారతమాత చిత్రపటం బదులు అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టి అంబేద్కర్ రాజ్యాంగ విశిష్టత గురించి తెలియ చెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్లందరి మీద ఉందన్నారు. అలాగే మన దేశ ప్రధాని మోడీ అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం నవంబర్ 26న అధికారికంగా జరిపినట్లే జనవరి 26ను కూడా అంబేద్కర్ పేరుతో రిపబ్లిక్ డే ఉత్సవాలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాలకి ఆదేశాలు ఇవ్వాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ధారా అంజయ్య, కాకుమాను రవి, కంకణాల గోపికృష్ణ, దళిత సంఘాల ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ పత్రా బంగారం, తదితరులు ఉన్నారు.

# వైసీపీ నాయకులకు ఘన సత్కారం



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 20)

మండల యువ నాయకులు ఏరువ శేష సేనా రెడ్డి కి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం పెద్దారవీడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలలు వేసి శాలవులతో ఘనంగా వారి నివాసంలో సత్కరించారు. అలాగే ఈ పదవి వచ్చిన సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి, ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ముఖ్యంగా ఈ పదవి తనకు రావడానికి అన్ని విధాలుగా ముందుండి నడిపించిన మా నాయకుడు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాకిచెర్ల, పెద్ద పట్టపుపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 20)

మండల పరిధిలోని చాకిచర్ల, పెద్ద పట్టపుపాలెం రైతు సేవా కేంద్రాల పరిధిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల వ్యవసాయాధికారి డి విజయకుమార్ మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్లో 1537 హెక్టార్లు సాగు లో ఉన్నట్లు అందులో ప్రధానంగా వరి 1265 హెక్టార్లు , వేరుశెనగ 164 హెక్టార్లు సాగు లో ఉన్నట్లు తెలియజేశారు. పంట వేసిన ప్రతి రైతు తప్పకుండా పంట నమోదు చేసుకోవాలని, లేనట్లయితే ప్రభుత్వం వారు అందించు రాయితీలు కోల్పోవడం తో పాటు ప్రభుత్వ పంట కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ మద్దతు ధర కోల్పోవలసి వస్తుంది అని చెప్పారు. గతం లో పంట నమోదులో తప్పులు జరిగినప్పుడు సరి చేసుకొనలేని పరిస్థితి ఉండేది, కానీ ప్రస్తుత పంట నమోదు విధానం ప్రభుత్వం వారు కీలక మార్పులు చేయడం జరిగింది. అందులో భాగంగా పంట నమోదు తేదీకి రెండు రోజులు ముందు గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా రైతులకు సమాచారం పంపుతారని, నమోదు పూర్తయ్యాక మరొక ఎస్ఎంఎస్ ద్వారా పంట వివరాలు తెలియజేస్తారని తెలిపారు. దీని ప్రకారం రైతులు నమోదు సమాచారాన్ని పరిశీలించి ఎటువంటి పొరపాట్లు లేకుంటే ధ్రువీకరించి, పొరపాట్లు ఉన్నట్లయితే వ్యవసాయ సహాయకుని సంప్రదించి సవరించుకోవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వీహెచ్ఏ స్వర్ణ, విఏఏ షారుఖ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# హెల్మెట్ రక్షణ కవచం ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలి

## ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)

రోడ్డు ప్రమాదాల్లో ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారనే అంశాన్ని గమనించిన దర్శికి చెందిన సాయి లక్ష్మి పౌల్ట్రీ ఫారం యజమాని షేక్ కరిముల్లా సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజుకి రోడ్డు భద్రతకు తోడ్పడే విధంగా 50 వేగా హెల్మెట్లను అందజేశారు. హెల్మెట్లను అందచేసిన షేక్ కరిముల్లాను అభినందించారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ను, ఫోర్ వీలర్ నడిపే వారు సీట్ బెల్ట్‌ను భారంలా కాకుండా, ప్రాణరక్షణ కవచంలా భావించాలని, రోడ్డు ప్రమాదాల్లో సంభవిస్తున్న మరణాలలో అధిక శాతం తలకు తగిలిన తీవ్ర గాయాల వల్ల లేదా సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల వాహనం నుండి బయట పడటం వల్ల జరుగుతున్నాయి. ఒక చిన్న నిర్లక్ష్యం కుటుంబం మొత్తాన్ని కోలుకోలేని దెబ్బ తీస్తుందని, మీ కుటుంబం మీ కోసం ఇంట్లో ఎదురుచూస్తుందని గుర్తుంచుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు వాహనదారులకు మరింత విస్తృతంగా హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, వారికి కౌన్సెలింగ్ నిర్వహించి నిబంధనల పట్ల అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లా ప్రజలందరూ పోలీసు వారికి సహకరించి, ప్రయాణాల్లో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్పీ కోరారు.

# పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశుగణ రంగానికి పునర్జీవం

## రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పశుగణ రంగమే బలమైన ఆధారం

## కోనంకిలో పశు ఆరోగ్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలూరి





(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, జనవరి 20)

పశుగణ రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. మంగళవారం మార్టూరు మండలం కోనంకి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఉత్పాదకత పెంపు, వ్యాధుల నియంత్రణ, పశుపోషణ ఖర్చుల తగ్గింపే లక్ష్యంగా జన్మభూమి తరహాలో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ శిబిరాలు కొనసాగుతున్నాయని, పశుపోషణ రైతులకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న నేపథ్యంలో పశువుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పశుపాలకులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, వ్యాధులు రాకుండా ముందస్తు చికిత్సలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వివరించారు. శిబిరాల ద్వారా పశువులకు ఉచిత వైద్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీతో పాటు శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పశుగణ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారంగా నిలుస్తోందని, ముఖ్యంగా మహిళల జీవనోపాధికి ఈ రంగం కీలకమని అన్నారు. ఈ శిబిరాల్లో పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, నట్టల నివారణ మందుల పంపిణీ, వ్యాధి నిరోధక టీకాలు, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహనా సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

### లింగ నిర్ధారిత వీర్యనాళికలు – ఉత్పాదకత పెంపు

లింగ నిర్ధారిత వీర్యనాళికల ద్వారా పెయ్య దూడల ఉత్పత్తిని పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, గోకులాల షెడ్లు, పశు బీమా వంటి పథకాలతో పశుపోషకులకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.

### కూటమి ప్రభుత్వంతో పశుగణ రంగానికి పునర్జీవనం....

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జన్మభూమి కార్యక్రమాల ద్వారా పశు ఆరోగ్య శిబిరాలు పండగ వాతావరణంలో నిర్వహించేవారని ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో పశుగణ రంగం పూర్తిగా నిర్వీర్యమైందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పశుగణ రంగానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఖాళీగా ఉన్న వెటర్నరీ డాక్టర్లు, సిబ్బంది నియామకంపై త్వరలోనే ముఖ్యమంత్రితో చర్చించి ప్రకటన చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ వెటర్నరీ యూనివర్సిటీ కాంపౌండ్ వాల్‌ను త్వరలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు 104 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేస్తే వైద్య సేవలు, 1962 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేస్తే పశువులకు వైద్యం అందించే అంబులెన్స్‌లు గ్రామాలలో చేరుకుంటున్నాయన్నారు.

# మన డబ్బులు–మన లెక్కల పై ఒక రోజు శిక్షణ

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 20)



ఇంకొల్లు మండలం సమాఖ్య కార్యాలయంలో ఏపిఎం అనురాధ ఆధ్వర్యంలో లీగల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, శ్రీనిధి మేనేజర్ జై కామేశ్వరి పర్యవేక్షణలో ఇంకొల్లు, చిన్నగంజాం గ్రామ సంఘ సహాయకులకు మన డబ్బులు మన లెక్కలకు సంబంధించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో లీగల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మన డబ్బులు మన లెక్కలకు సంబంధించి సీఆర్పీ వ్యవస్థ ద్వారా పది గ్రూపులకి ఒక సభ్యురాలని గుర్తించి ఆ పది గ్రూపులకు సంబంధించి వందమంది సభ్యులకు మొబైల్లో యాప్ డౌన్లోడ్ చేయించి వారి యొక్క పొదుపు, అప్పు నిల్వలు వారు ఎలా తెలుసుకోవాలో శిక్షణ ఇవ్వవలసి ఉంటుందని అన్నారు. అలా చేయాలి అంటే మొబైల్ బుక్ కీపింగ్‌లో వారి యొక్క పొదుపు, అప్పు నిల్వ కరెక్ట్‌గా ఎంటర్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి మేనేజర్ జై కామేశ్వరి మాట్లాడుతూ ఇకనుంచి స్త్రీ నిధికి సంబంధించి లోన్లు మొత్తాన్ని శ్రీనిధి యాప్ ద్వారానే రికవరీ చేయాలని, నగదు లావాదేవీలు జరపకూడదని తెలియజేయడం జరిగింది. అలాగే ఇంకొల్లు మండలంలో ఓడీలు ఎక్కువగా ఉన్నందున లోన్ చేయడానికి అవకాశం లేనందున రికవరీపై దృష్టి పెట్టి రికవరీ శాతాన్ని పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చిన్నగంజాం సిసి శ్రీలక్ష్మి, ఏపిఎం అనురాధ, సీసీలు, అకౌంటెంట్ గ్రామ సంఘ సహాయకులు పాల్గొన్నారు.

## మండలి రాజేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బద్వేలు జనసైనికులు



(షణ్ముఖ వెలుగు, గోపవరం, జనవరి 20)
జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీఐఐసి డైరెక్టర్ మండలి రాజేష్ సిద్ధవటం నుంచి విజయవాడకు వెళ్లే క్రమంలో బద్వేలు పట్టణంలో జనసేన నాయకులు, కార్యకర్తలను మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా బద్వేలు నెల్లూరు రోడ్డులోని ఉగాది హోటల్‌లో జనసేన సైనికులు జాండ్ల వరం వెంకటసుబ్బయ్య రాయల్, రోడ్డ శ్రీనివాసులు రాయల్, కెఆర్ గ్రూప్ అడ్మిన్ తోట రాంప్రసాద్ రాయల్ , జనసేన సేవకుడు సురేంద్రవి మండలి రాజేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ బలోపేతం, స్థానిక రాజకీయ పరిణామాలు, పార్టీ కార్యక్రమాలపై చర్చ జరిగింది. అనంతరం ఉగాది హోటల్?లో ఏర్పాటు చేసిన తేనేటి విందులో అందరూ కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జనసేన శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని పాల్గొన్న నాయకులు తెలిపారు.

## పర్చూరులో శ్రీ అష్టలక్ష్మి దేవాలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు





(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జనవరి 20)
పర్చూరులోని శ్రీ అష్టలక్ష్మి దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అనంతరం ఆలయ ప్రాంగణానికి తీసుకువెళ్లారు. శ్రీ అష్టలక్ష్మి దేవిని ఎమ్మెల్యే ఏలూరి భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఆధ్యాత్మికత, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో దేవాలయాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని ఆలయ కమిటీ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి దేవాలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ పర్చూరు పట్టణ మాజీ అధ్యక్షుడు అగ్ని గుండాల కృష్ణ, లక్ష్మీల ప్రథమ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసిన వాళ్ళు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మండల బిజెపి సీనియర్ నాయకుడు పొందూరు కృష్ణారెడ్డి గుండెపోటుతో మృతి




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 20)
ఉలవపాడు మండల బిజెపి సీనియర్ నాయకుడు పొందూరు కృష్ణారెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. మంగళవారం గుండెల్లో నొప్పి రావడంతో స్థానిక వైద్యశాలకు తరలించగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు.

# రాష్ట్ర పండుగగా వాసవీకన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

### పూర్ణకుంభంతో ఎమ్మెల్యే సాంబన్నకు స్వాగతం పలికిన వేద పండితులు

### పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఏలూరి





(షణ్ముఖ వెలుగు, మార్టూరు, జనవరి 20)
ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవమైన శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించుకోవడం గర్వకారణమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మంగళవారం మార్టూరులోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయానికి వచ్చిన ఆయనకు ఆర్యవైశ్య ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఏలూరి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి త్యాగం, ధర్మనిష్ఠ, స్త్రీ గౌరవ పరిరక్షణ గుణాలు సమాజానికి శాశ్వత ఆదర్శమని పేర్కొన్నారు.వాసవి కన్యకా పరమేశ్వరి చరిత్ర భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో ఆర్యవైశ్య సమాజానికి ధర్మం, సత్యం, త్యాగానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ధర్మాన్ని కాపాడేందుకు వాసవి దేవి తనతో పాటు 102 మంది ఆర్యవైశ్య కన్యలతో అగ్నిప్రవేశం చేసిన సంఘటన ప్రపంచ చరిత్రలోనే అపూర్వమని తెలిపారు.ఆర్యవైశ్యుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భరోసా ఇచ్చారు. సామాజిక సమరసత, ధర్మ పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. వాసవి దేవి సందేశాన్ని యువత ఆచరణలో పెట్టుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్టూరు వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలికల విద్యకు ప్రోత్సాహం ఇవ్వాలి

### సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్

### సంతపేట సాంఘిక సంక్షేమ వసతి గృహంలో స్టడీ చైర్స్ పంపిణీ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)
విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ స్వర్గీయ బండి కోటేశ్వరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా అమెరికాలో నివసిస్తున్న ఆయన మనవడు బండి శివతేజ బాలికల విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సంతపేటలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులకు స్టడీ చైర్స్, రైటింగ్ పాడ్స్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రకాశం జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్ తన ప్రసంగంలో మాట్లాడుతూ బాలికల విద్య అనేది కేవలం వ్యక్తిగత పురోగతికే పరిమితం కాదు, అది సమాజ నైతిక, సామాజిక మరియు మేధో అభివృద్ధికి మౌలిక ఆధారం. ఒక బాలిక చదువుకుంటే ఒక కుటుంబం విద్యావంతమవుతుంది, ఒక కుటుంబం విద్యావంతమైతే సమాజం బలపడుతుంది. అందువల్ల బాలికల విద్యను ప్రోత్సహించడం ప్రతి పౌరుని బాధ్యత అని స్పష్టంగా పేర్కొన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నివసిస్తూ చదువుతున్న విద్యార్థినులు కష్టాలను అడ్డంకులుగా కాక, అవకాశాలుగా మార్చుకోవాలి అని సూచించారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థినుల భవిష్యత్తు ఈ దశలోనే నిర్ణయమవుతుందని, లక్ష్య నిర్ధారణతో పాటు క్రమశిక్షణ, శ్రమ, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ పరిస్థితిలోనైనా విజయం సాధించవచ్చని అన్నారు. బండి కోటేశ్వరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన మనవడు బండి శివతేజ బాలికల విద్య కోసం ఈ విధమైన సేవా కార్యక్రమం చేపట్టడం విలువలతో కూడిన స్మరణీయ సేవగా అభివర్ణించారు. విదేశాల్లో స్థిరపడి ఉన్నప్పటికీ మాతృదేశంలోని వెనుకబడిన విద్యార్థినుల అభ్యున్నతికి చేయూతనివ్వడం సమాజానికి ఆదర్శప్రాయమైన ఆలోచన అని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు సమన్వయంతో నిర్వహించడాన్ని ప్రశంసిస్తూ, సామాజిక బాధ్యతను వ్యక్తిగత స్థాయిలో ఆచరణలోకి తీసుకొస్తేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని జడ్జి అన్నారు. సమాజంలోని ప్రతిఒక్కరూ తమ సామర్థ్యానికి అనుగుణంగా విద్యారంగానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ తాటితోటి ధనలక్ష్మి పాల్గొన్నారు

## గ్రామాలలో పొలం పిలుస్తుంది



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 20)
మండలంలోని తలమళ్ళ, ఉప్పలపాడు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారి కె అరుంధతి మాట్లాడుతూ రబి 2025-26 సాగులో ఉన్న ప్రతి పంటను గ్రామ వ్యవసాయ సహాయకుల కు తెలిపి వెంటనే ఈ పంట నమోదు ప్రక్రియ లోనికి తీసుకొని రావాలని వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ చెందిన పంటలు సామాజిక వనాలు, సోషల్ ఫారెస్ట్ అయిన సుభాబుల్, జామాయులను ఈ పంట నమోదు తప్పనిసరి నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం కల్పించే వ్యవసాయ పథకాలు, రాయితీలకు ఈ పంట నమోదు ప్రామాణికమన్నారు. దీని వలన రైతులకు ఉప యోగాలు ఉన్నాయని తెలిపారు. ఈ పంట చేయించుకోకపోతే పండిన పంటను మద్దతు ధరకి అమ్ముకోవాల్సినపుడు కూడా సమస్యలు వస్తాయన్నారు. అలా జరగకుండా చూసుకోవాలని ఆమె రైతులను కోరారు. జిల్లా వనరుల కేంద్రం, ఒంగోలు వ్యవసాయ అధికారిని శైలజ రైతులకు పొలంలోని మట్టి నమూనాలా సేకరణ పైన మట్టి పరీక్ష ఫలితాల వలన రైతులకి ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ తొక్కిసలాట ఘటన పై స్పందించిన చీఫ్ విప్ జీవి

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 20)
వినుకొండ ఆర్టిసి డిపోలో సోమవారం ఉదయం జరిగిన తొక్కిసలాట ఘటన పై ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు స్పందించారు. ఆర్టీసీ డిఎం జవ్వాజి నాగేశ్వరరావుతో ఫోన్లో మాట్లాడి ఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికుల రక్షణకై ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తెప్పిస్తాలాటలో గాయపడిన బెల్లంకొండ చిన్న వెంకయ్య, ఎస్తేరు రాణి, తమిరి కోటేశ్వరమ్మ, ఆరోగ్య విషయమై వైద్యులతో మాట్లాడి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు.

### నిర్లక్ష్యంగా వ్యవహరించిన డ్రైవర్ పై చర్యలు..

వినుకొండ ఆర్టిసి డిపోలో తొక్కిసలాటకు, ముగ్గురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడడానికి కారణమైన డ్రైవర్ బాల నాగేశ్వరరావు విధుల నుండి తొలగించడం జరిగిందని డిపో మేనేజర్ తెలిపారు. సోమవారం ఉదయం డిపోలో ఆవరణ అంతా ప్రయాణికులతో నిండి గ్యారేజీ వైపు వచ్చారని, విజయవాడ వెళ్లేందుకు బస్సు గ్యారేజీ నుండి బయటకు రాగానే ప్రయాణికులు బస్సు వద్దకు గుంపుగా రావటంతో డ్రైవర్ బస్సును ఆపకుండా ముందుకు కదిలించడం వలన తొక్కిసలాట జరిగి ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారని అందుకు కారణమైన డ్రైవర్ పై చర్యలు తీసుకోవడం జరిగిందని డిఎం తెలిపారు. చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తగిన ఏర్పాట్లు చేశామని, మంగళవారం కూడా ప్రయాణికుల రద్దీ ఉన్నప్పటికీ సరిపడ బస్ సర్వీసులను పెంచడం జరిగిందన్నారు. డిపో పరిధిలో పోలీస్, ఆర్టీసీ సిబ్బందితో క్యాంపు ఏర్పాటు చేసి ప్రయాణికులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఎమ్మెల్యే పై మాట్లాడిన వ్యక్తులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ గురించి మాట్లాడే అర్హత నీకు లేదు అధికారం ఉందని గర్వం పనికిరాదు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 20)

ప్రజలు ఎన్నుకోబడిన ఒక ఎమ్మెల్యేను ఇష్టానుసారంగా మాట్లాడే అర్హత నీకు లేదు నువ్వు వార్డు మెంబర్ కూడా గెలవలేవని వైసిపి నాయకులు అన్నారు. మండలంలోని దేవరాజు గట్టు గ్రామంలో మంగళవారం విలేకరుల సమావేశం వైసీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా ఎద్దుల పోటీలు మా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నిర్వహిస్తే అవి చూసి ఓర్చలేక టిడిపి ఇన్చార్జి ఎడిషన్ బాబు తన అనుచరులతో విలేకరుల సమావేశం నిర్వహించి వారితో ఇష్టాంసారంగా మాట్లాడటం సరికాదన్నారు. మా ఎమ్మెల్యే పై మాట్లాడిన వ్యక్తులు అందరూ వార్డు మెంబర్ కూడా గెలవలేనన్నారు. నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో ప్రజలు టిడిపి నాయకులను తరిమికొట్టే పరిస్థితి వస్తుందన్నారు. త్వరలోనే ప్రజలు కూడా బుద్ధి చెప్తానన్నారు. కని విని ఎరుగని రీతిలో ఎద్దులు పోటీలు నిర్వహించి సంక్రాంతి పండుగ పర్వదినాన ప్రజల హృదయాల్లో ఆనందాన్ని వెదజల్లిన వ్యక్తి మా ఎమ్మెల్యే అన్నారు. అలాంటి వ్యక్తిని పట్టుకొని ఈపుము తాటతీస్తాం ఈపు విమానం మోత మోగిస్తాం అన్నారు. అలాంటి వారికి మేము ఒకటే చెబుతున్నాం ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఏ గొందిన తిరిగిన ఎక్కడ దాక్కున్న త్వరలోనే వారందరినీ ప్రజల ఈడ్చుకొని వెళ్లే పరిస్థితి వస్తుందన్నారు. అప్పుడు మిమ్మల్ని కాపాడే వారు కూడా రారని అన్నారు. ఈరోజు ఏందో అధికారం అడ్డం పెట్టుకొని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు పోలీసులను అడ్డం పెట్టుకొని నోటికి వచ్చినట్లు మాట్లాడితే రాబోయే రోజుల్లో ఆ నోటికి కుట్లు వేసి మాటలు రాకుండా చేసే పరిస్థితి వస్తుందన్నారు. ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని తాటిపర్తి చంద్రశేఖర్ గురించి మాట్లాడిన వారు ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలన్నారు. నియోజకవర్గంలో వైసిపి వాళ్లు ప్రజల ఆనందాన్ని చూడాలని సంబరాలు నిర్వహిస్తే. టిడిపి వారు ప్రభలు ఏర్పాటు చేసి డాన్స్ ప్రోగ్రాములు నిర్వహిస్తున్నారు అన్నారు. దీంతోపాటుగా ప్రతి మండలంలో మట్టి మాఫియా. మద్యం మాఫియా. ఇసుక మాఫియా కలెక్షన్ల మాఫియా. అధికారులు ట్రాన్స్ఫర్లైతే వారి దగ్గర నుంచి అధిక మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్న.వ్యక్తులు మీరని వారన్నారు. సంక్రాంతి సంబరాలకు మాజీ మంత్రి ఆది మూలకు సురేషను స్వయాన వెళ్లి సంబరాలకు ఆహ్వానించా మన్నారు. తెలియకుండా మాట్లాడే వారికి తెలుసుకొని మాట్లాడాలని వైసిపి నాయకులు సూచించారు. ఎమ్మెల్యే పై మాట్లాడిన లుచ్చా నాయకులకు చెంచా నాయకులకు చెప్పడం ఏమిటంటే నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే వచ్చి మూడు నెలల అయినా ప్రజలు ఆయనను నమ్మి ఓట్లు వేసి గెలిపించాలని ఒకసారి గుర్తు చేశారు. నీలాగా నాలుగు సంవత్సరాలు నియోజకవర్గంలో తిరిగి ప్రజలు నిన్ను ఓడించారంటే ఒక్కసారి నీ మనసాక్షి కి నువ్వు ఆలోచించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఏరువ చలమారెడ్డి. రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి ఏరువ శేష సేనా రెడ్డి. జిల్లాఇంటిలెక్చువల్ అధ్యక్షుడు అంగిరేకుల ఆదినారాయణ యాదవ్. స్టేట్ మైనార్టీ కార్యదర్శి షేక్ బుజ్జి. నియోజకవర్గ రైతు విభాగ నాయకులు గుండా రెడ్డి వెంకటేశ్వర రెడ్డి. నియోజకవర్గ వికలాంగులనాయకులు ముత్యాలయ్య. జిల్లా సేవాదళ్ కార్యదర్శి కాసు వెంకటరెడ్డి. మండల యూత్ అధ్యక్షులు దుగ్గెశీ దినేష్. సీనియర్ నాయకులు మెట్టు భాస్కర్ రెడ్డి. సోషల్ మీడియా కో కన్వీనర్ ఏరువా ప్రసన్నాంజనేయరెడ్డి. వెంకటేశ్వర్లు. నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### దామచర్ల జనార్ధన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 20)

ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ పుట్టినరోజు సందర్భంగా నాయుడుపాలెంలోని ఆయన స్వగృహంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దామచర్ల జనార్ధన్ భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, రాజకీయ రంగంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

### యువతకు నైపుణ్య శిక్షణలు ఉపాధే లక్ష్యం






(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 20)

జిల్లాలోని యువతకు నైపుణ్య శిక్షణలు అందించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ సూచించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నైపుణ్యాభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. పీఎంకేవైతో పాటు ఇతర నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలు, అంతర్జాతీయ నైపుణ్యాభివృద్ధి ప్రోగ్రాములు, ప్రాథమిక రంగంలో శిక్షణ అవకాశాలు, ఉద్యోగ మేళాల నిర్వహణ అంశాలపై అధికారులు విస్తృతంగా చర్చించారు. అలాగే పీఎం విశ్వకర్మ తదితర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రస్తుత స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. నైపుణ్య శిక్షణలు నిరంతరాయంగా కొనసాగాలని, యువతకు నాణ్యమైన శిక్షణలు అందించి స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి మాధవి, ఆర్టీసీ ఆర్ఎం విమల, డీఆర్‌డీఏ పీడీ సింగయ్య, డీఎంహెచ్‌వో విజయమ్మతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు జన్మదినం సందర్భంగా చందమామ శ్రీవాణి విద్యా నికేతన్ స్కూల్ కరస్పాండెంట్, ఒంగోలు నగర అంగన్వాడీ డ్వాక్రా సాధికారిత ప్రధాన కార్యదర్శి, ఏపీటిసిఏ ఒంగోలు నగర అధ్యక్షురాలు ఈవియస్ లక్ష్మి ఒంగోలు నగరంలోని, శ్రీరామ్ నగర్ లో ఉన్న మనో వికాస కేంద్రంలో మానసిక విద్యార్థులతో కేక్ కట్ చేయించి, అక్కడ ఉన్న విద్యార్థులందరికీ దుప్పట్లు, బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం బండ్లమిట్ట ఏరియాలోని చందమామ శ్రీవాణి విద్యా నికేతన్ స్కూల్ విద్యార్థులతో కేక్ కట్ చేయించడం జరిగింది. తాతకి తగ్గ మనవడిగా వారసత్వాన్ని అందిపుచ్చుకున్న శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు తనదైన మార్క్ శైలితో ఒంగోలు నగర రూపు రేఖలు మారుస్తూ, ఒంగోలు నగరాన్ని అభివృద్ధి పథంతో నడిపించే దామచర్ల జనార్ధన్ భవిష్యత్‌లో మంత్రి రావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని చందమామ శ్రీవాణి విద్యా నికేతన్ స్కూల్ కరస్పాండెంట్ తెలియజేశారు.

### శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, చీరాల, జనవరి 20)

అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని చీరాల వన్ టౌన్ సీఐ ఎస్ సుబ్బారావు అన్నారు. బుధవారం చీరాల పట్టణం జాండ్రపేటలోని బివిబిఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణలో చీరాల వన్ టౌన్ సీఐ ఎస్ సుబ్బారావు, చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్ఐ ఏ హరి బాబు, రాజ్యలక్ష్మి విద్యార్థిని లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, శక్తి యాప్, సోషల్ మీడియా మోసాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ సుబ్బారావు, రాజ్యలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ రామారావు , శక్తిటీం ఎస్ఐ ఎ హరి బాబు, పిసి కే సుబ్బారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం









(షణ్ముఖ వెలుగు, గోపవరం, జనవరి 20)

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వద్ద కృషి చేస్తామని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టీఏ) గోపవరం మండల నూతన కార్యవర్గం పేర్కొన్నారు. గోపవరం మండలం ఎన్‌టీఏ అధ్యక్షులుగా మోడల్ స్కూల్ మహమ్మద్ కాలనీలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న డి సుబ్బరాయుడును ప్రధాన కార్యదర్శిగా, ప్రాథమిక పాఠశాల ఉప్పువారిపల్లెలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కె రవిని ఎన్నుకున్నారు. అలాగే ఆర్థిక కార్యదర్శిగా ఉన్నత పాఠశాల రాచాయపేటలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఎం. మల్లికార్జునను నియమించినట్లు ఎన్‌టీఏ రాష్ట్ర బాధ్యులు మానుగుంట రవిశంకర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కూరాకు రవీంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు డి సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శి కె. రవి మాట్లాడుతూ, మండలంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. అలాగే పాఠశాలల్లో విద్యాభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని హామీ ఇచ్చారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే దామచర్లకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నేతలు









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 20)

ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పుట్టినరోజు సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో 15వ డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ, టిడిపి సీనియర్ నాయకులు పాలపర్తి లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ పాలూరి వెంకటేశ్వరరెడ్డి, 15వ డివిజన్ ఐటీడీపీ నాయకులు షేక్ సిద్ధిక్ (బబ్లు), యాలటూరి రవి, మహిళా నాయకురాలు రావుల పద్మజ, ఆర్ల వెంకటరత్నం, బోను దుర్గ, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

